విలేకరులు కావలెను
TV6 NATINAL NEWS CHANNEL
కదిలించే వార్త తెలుగు దినపత్రికకు
తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న
ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ,మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.
వివరములకు ఈ క్రింది ఫోన్ నెంబర్ ని సంప్రదించండి:
99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily
# కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 175 పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం - 16 - డిసెంబర్ - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## సర్కార్‌తోపాటు వందేభారత్



నరసాపురం నుంచి చెన్నై వరకు సేవలు


కేంద్ర సహాయ మంత్రి ప్రారంభం

గమ్యస్థానాలకు తక్కువ సమయంలో చేరువ

అలుపెరుగని సేవలందించిన సర్కార్

అమరావతి : ఆ ప్రాంతం వారికి ఒక్క సర్కారు రైలు బండే ఏకైక రవాణా మార్గం. ఎక్కడికి వెళ్లాలన్న అది ఉందన్న ధీమాతోనే ఉంటారు మిగతా..2లో

## జీహెచ్ఎంసీ డివిజన్ల పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్



పిటిషన్ దాఖలు చేసిన వినయ్ కుమార్ అనే వ్యక్తి

పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని

హైకోర్టును కోరిన పిటిషనర్

పునర్విభజనలో అభ్యంతరాలను పరిగణనలోకి

తీసుకోవాలన్న పిటిషనర్

హైదరాబాద్: జీహెచ్ఎంసీ డివిజన్ల పెంపును సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. వినయ్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని ఆయన ఉన్నత న్యాయస్థానాన్ని కోరారు. ఈ పిటిషన్‌పై మిగతా..2లో

## భోగాపురంలో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుసిటీ..



2


- విమానయాన, రక్షణ రంగాల్లో నైపుణ్యాల కొరత తీర్చడమే లక్ష్యం
- 160 ఎకరాల్లో జీఎంఆర్ మాన్సాస్ ఆధ్వర్యంలో నిర్మాణం
- అంతర్జాతీయ వర్సిటీలతో విద్యా, ఆవిష్కరణల హబ్‌గా రూపకల్పన

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. దేశంలోనే తొలి ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ ఎడ్యుకేషన్ సిటీని

## చిలకలూరిపేట విద్యార్థులకు హామీ..
## పది రోజుల్లోనే నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్

★ తన దృష్టికి సమస్యలు వచ్చినా, ఆయన హామీ ఇచ్చినా వెంటనే వాటిని నెరవేర్చుతున్నారు.

★ తన ఊరికి రోడ్డు కావాలని పవన్ కల్యాణ్ దృష్టికి అంధ మహిళా క్రికెటర్ తీసుకెళ్లడంతో వెంటనే ఆ సమస్యను పరిష్కరించారు.


వివరాలు 2లో..

అమరావతి : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాలనలో తనదైన మార్కు చూపిస్తున్నారు. తన దృష్టికి సమస్యలు వచ్చినా, ఆయన హామీ ఇచ్చినా వెంటనే వాటిని నెరవేర్చుతున్నారు. ఇటీవల తన ఊరికి రోడ్డు కావాలని పవన్ కల్యాణ్ దృష్టికి అంధ మహిళా క్రికెటర్ తీసుకెళ్లడంతో

## ఏపీ ప్రాజెక్టులకు కేంద్రం అండ...
## మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో లోకేశ్ కీలక భేటీ
### కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ

- రాష్ట్రవ్యాప్త నైపుణ్య గణనకు సహకరించాలని విజ్ఞప్తి
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు మద్దతు కోరిన లోకేశ్
- ఏపీలో ఏఐ మిషన్ వేగవంతానికి సాయంపై కీలక చర్చ
- లోకేశ్ వినతులకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి



మిగతాది 2లో

అమరావతి : రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలో చేపట్టనున్న



పలు కీలక ఐటీ, నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. లోకేశ్ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో చేపట్టనున్న నైపుణ్య గణన కోసం ఏఐ టెక్నాలజీతో

## చైనా పార్టులు వద్దు..
## రూ.5,000 కోట్లతో స్వదేశీ డ్రోన్ల కొనుగోలుకు ఆర్మీ సిద్ధం


2

- భారీగా దేశీయ డ్రోన్లను సమకూర్చుకోనున్న సైన్యం
- కామికేజ్, నిఘా, సుదూర లక్ష్య ఛేదన డ్రోన్ల సమీకరణ
- జామింగ్, స్పూఫింగ్‌ను తట్టుకునేలా ప్రత్యేక ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సామర్థ్యం

## బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా
## నితిన్ నబీన్ సిన్హా బాధ్యతలు

- బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా బాధ్యతలు
- రాష్ట్రాల్లో కాకుండా జాతీయస్థాయిలో ఇలాంటి నియామకం ఇది రెండోసారి.
- పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్న నితిన్ నబీ, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ విగ్రహాల వద్ద పుష్పాలు ఉంచి నివాళు లర్పించారు.



మిగతాది 2లో

ఢిల్లీ : బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. మధ్యాహ్నం పట్నా నుంచి ఢిల్లీ చేరుకున్న నితిన్ నబీకి ఢిల్లీ విమానాశ్రయంలో సీఎం రేఖా గుప్తా స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్న నితిన్ నబీ, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ విగ్రహాల వద్ద పుష్పాలు ఉంచి నివాళులర్పించారు.

## 2029 ఎన్నికల్లో
## పోటీ చేస్తాం

- జాగృతిని రాజకీయ పార్టీగా మార్చే దిశగా సంకేతాలు
- గ్రామస్థాయిలో జాగృతి కమిటీలు ఏర్పాటు చేస్తామన్న కవిత
- కొత్త పార్టీ పేరుపై నెటిజన్ ప్రశ్నకు ఆసక్తికర సమాధానం


2

హైదరాబాద్: జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేశారు. 2029లో జరిగే ఎన్నికల్లో తాను కచ్చితంగా పోటీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఎక్స్ వేదికగా ఆమె నెటిజన్లతో 'ఆస్క్ కవిత' పేరుతో క్వశ్చన్ అవర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా సమాధానాలిచ్చారు. ఈ సందర్భంగా ఓ నెటిజన్.. "మీ కొత్త పార్టీ పేరు ఏంటి?" అని ప్రశ్నించగా,


## దోహాలో తెలుగు వారి సందడి - ఘనంగా "సాంస్కృతిక సమ్మేళనం"


2

- దోహాలో ఘనంగా తెలుగు కళా సమితి వారి "సాంస్కృతిక సమ్మేళనం"
- ఇండియన్ కల్చరల్ సెంటర్? ఆధ్వర్యంలో నిర్వహణ
- ఆహుతులను ఆకట్టుకున్న నృత్యాలు, సంగీత ప్రదర్శనలు

## కేంద్ర ప్రభుత్వం పేదల
## పొట్ట కొడుతోంది

- పేదల పొట్టకొట్టడమే కేంద్ర లక్ష్యమని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం
- గాంధీ పేరును పథకం నుంచి తొలగించడం దుర్మార్గమని విమర్శించారు.
- కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయించినా, విధాన మార్పులతో పథకం అసలు ఉద్దేశమే దెబ్బతింటోందని సీతక్క స్పష్టం



హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం పథకం పేరు మార్పులను తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తీవ్రంగా తప్పుబట్టారు. పేదల పొట్టకొట్టడమే కేంద్ర లక్ష్యమని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర జరుగుతోందని అన్నారు. మిగతా..2లో

## కాంగ్రెస్ నేతల దాడిపై
## కేటీఆర్ తీవ్ర ఆగ్రహం...

- బీఆర్ఎస్ అభ్యర్థిని ట్రాక్టర్‌తో ఢీ కొట్టి హత్యాయత్నం...
- సోమార్‌పేట్ ఘటనపై ఎస్పీకి ఫోన్ చేసిన కేటీఆర్...
- దాడికి పాల్పడిన వారిపై తక్షణ అరెస్టులు డిమాండ్...


వివరాలు 2లో..

కామారెడ్డి.డిసెంబర్15 : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సోమార్‌పేట్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ఫలితాల అనంతరం చోటు చేసుకున్న అమానుష ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. కాంగ్రెస్ పార్టీ నేతల గూండాగిరి హద్దులు దాటిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

## మొదటి పేజి తరువాయి

# ఏపీ ప్రాజెక్టులకు కేంద్రం అండ...

# మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో లోకేశ్ కీలక భేటీ

రూపొందించిన 'నైపుణ్యం పోర్టల్' గురించి లోకేశ్ కేంద్ర మంత్రికి వివరించారు. ఇప్పటికే మంగళగిరిలో పైలట్ ప్రాజెక్ట్ నిర్వహించామని, ఎదురైన సవాళ్లను అధిగమించేందుకు ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ విధానాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టబోయే ఈ బృహత్ కార్యక్రమానికి కేంద్రం సహాయం అందించాలని కోరారు. అలాగే రాష్ట్రంలోని యువ పారిశ్రామికవేత్తల కోసం ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు కేంద్రం అండగా నిలవాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఐటీ శాఖ పరిధిలోని స్టార్టప్ హబ్' ద్వారా మద్దతు అందించాలని కోరారు. ఇదే హబ్‌లో యానిమేషన్, ఏఆర్/వీఆర్ వంటి అత్యాధునిక టెక్నాలజీస్ కోసం ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కూడా సహకరించాలని విన్నవించారు. ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలో కృత్రిమ మేధ (ఏఐ) విస్తరణను వేగవంతం చేసేందుకు మద్దతివ్వాలని కోరారు. ఈ భేటీలో లోకేశ్ వెంట కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలు కూడా ఉన్నారు.

# 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం: కవిత

"ఎలా ఉండాలో మీరే చెప్పండి" అంటూ కవిత సమాధానమిచ్చారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. త్వరలోనే జాగృతి సంస్థ కార్యకలాపాలను గ్రామస్థాయి వరకు విస్తరిస్తామని, ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. జాగృతి సంస్థ ద్వారానే ఎన్నికల బరిలో నిలవబోతున్నట్లు పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. 2047 నాటికి దేశ ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించడమే తన జీవిత లక్ష్యమని కవిత పునరుద్ఘాటించారు. ఇదే తన విజన్, మిషన్ అని ఆమె పేర్కొన్నారు. కవిత తాజా ప్రకటనతో ఆమె భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై చర్చ మొదలైంది.

# జీహెచ్‌ఎంసీ డివిజన్ల పెంపును

# సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్

జస్టిస్ బి. విజయ్‌సేన్ రెడ్డి విచారణ చేపట్టారు. డివిజన్ల పునర్విభజనలో అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని వినయ్ కుమార్ పేర్కొన్నారు. రాంనగర్ డివిజన్‌పై తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్ కోరారు. అనంతరం ఈ పిటిషన్‌పై విచారణను హైకోర్టు రేపటికి వాయిదా వేసింది.

### మేయర్‌తో కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల భేటీ

జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మితో నగరానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ఎక్స్-అఫీషియో సభ్యులు సమావేశమయ్యారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లతో కలిసి కార్పొరేటర్లు మేయర్‌తో భేటీ అయ్యారు. జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనపై ఆమెతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ, డివిజన్ల సరిహద్దులపై మార్కింగ్ చేసి వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఏ ప్రాతిపదికన డివిజన్ల పునర్విభజన చేశారో చెప్పాలని కోరామని అన్నారు. హైదరాబాద్‌లో డివిజన్ల పునర్విభజనకు ఆదేశిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నగరాన్ని 300 డివిజన్లుగా విభజించారు. ఆయా డివిజన్లకు హద్దులను ప్రకటిస్తూ కొన్ని రోజుల క్రితం ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది.

# చిలకలూరిపేట విద్యార్థులకు హామీ..

# పది రోజుల్లోనే నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్

వెంటనే ఆ సమస్యను పరిష్కరించారు. తమకు ల్యాప్ టాప్‌లు కావాలని అడిగిన విద్యార్థులకు పది రోజుల్లోనే సమస్యను పరిష్కరించారు.

రాష్ట్రానికి సహకారం అందించండి: కేంద్రమంత్రిని కోరిన మంత్రి లోకేశ్

పల్నాడు జిల్లా చిలకలూరిపేట శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కంపూటర్లు లేవని పవన్ కల్యాణ్ దృష్టికి కొందరు విద్యార్థులు తీసుకెళ్లారు. దీంతో సోమవారం 25 కంప్యూటర్లను బహూకరించారు. వీటికి సొంతనిధులను వెచ్చించడమే కాకుండా స్కూల్లో అవసరమైన ఫర్నిచర్‌ను సైతం ఆయన అందించారు. పది రోజులు క్రితం ఈ హామీ ఇచ్చారు. తాజాగా మాట నిలబెట్టుకోవడంతో స్కూలు విద్యార్థులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు చెప్పుకున్నారు.అమరావతి : అంధుల మహిళా ప్రపంచ క్రికెట్ కప్ గెలిచిన జట్టు సభ్యులు దీపిక, కరుణకుమారి ఇళ్లకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గృహోపకరణాలు పంపించారు. ఆ క్రికెట్ జట్టుతో శుక్రవారం పవన్ భేటీ అయిన సంగతి తెలిసిందే.

# చైనా పార్టులు వద్దు.. రూ.5,000 కోట్లతో

# స్వదేశీ డ్రోన్ల కొనుగోలుకు ఆర్మీ సిద్ధం

ఢిల్లీ : భారత సైన్యం తన సామర్థ్యాన్ని మరింత పెంచుకునే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో, సుమారు రూ.5,000 కోట్ల విలువైన పూర్తి దేశీయ డ్రోన్ల కొనుగోలుకు ఆర్డర్లు ఇచ్చేందుకు సిద్ధమైంది. శత్రు దేశాల నుంచి ఎదురయ్యే జామింగ్, స్పూఫింగ్ వంటి ఎలక్ట్రానిక్ యుద్ధ తంత్రాలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ఈ డ్రోన్లను ప్రత్యేకంగా రూపొందించారు. గతంలో పాకిస్థాన్, ఉగ్రవాద సంస్థలపై చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎదురైన సవాళ్లను దృష్టిలో ఉంచుకుని సైన్యం ఈ డ్రోన్ల కోసం కఠినమైన పరీక్షలు నిర్వహించింది. అత్యవసర కొనుగోలు నిబంధనల కింద ఈ ప్రక్రియను చేపడుతుండగా, కేవలం దేశీయ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు మాత్రమే అవకాశం కల్పించారు. ముఖ్యంగా, ఈ డ్రోన్లలో చైనాకు చెందిన విడిభాగాలు ఏమాత్రం ఉండకూడదనే నిబంధనను కఠినంగా అమలు చేస్తున్నారు. ఎకనామిక్ టైమ్స్ కథనం ప్రకారం, సైన్యం మూడు రకాల అవసరాల కోసం ఈ డ్రోన్లను సమకూర్చుకోనుంది. వీటిలో తక్కువ దూరంలోని లక్ష్యాలను ఛేదించే కామికేజ్ లేదా లోయిటరింగ్ డ్రోన్లు, సుదూర లక్ష్యాలను గుర్తించి ధ్వంసం చేసి తిరిగి వెనక్కి రాగల ప్రెసిషన్ డ్రోన్లు, నిఘా కోసం ఉపయోగించే యూఏవీలు ఉన్నాయి. ఈ డ్రోన్ల ఎంపిక కోసం భారత సైన్యం ప్రత్యేకంగా ఒక ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ టెస్టింగ్ జోన్‌ను ఏర్పాటు చేసింది. ప్రయోగం మొదలైనప్పటి నుంచే తీవ్రమైన జామింగ్ పరిస్థితులను సృష్టించి వాటి పనితీరును పరీక్షించింది. అలాగే, ఎత్తయిన పర్వత ప్రాంతాల్లో కూడా ఇవి ఎంత సమర్థవంతంగా పనిచేస్తాయో పరిశీలించింది. ఈ పరీక్షల్లో ప్రభుత్వ రంగ సంస్థ అయిన మ్యూనిషన్స్ ఇండియా లిమిటెడ్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, సుమారు రూ.500 కోట్ల విలువైన లోయిటరింగ్ మ్యూనిషన్స్ కాంట్రాక్టును దక్కించుకుంది. ఈ భారీ కొనుగోలుతో భవిష్యత్ యుద్ధాల్లో భారత సైన్యం నిఘా, దాడి సామర్థ్యాలు గణనీయంగా పెరగనున్నాయి.

# కేంద్ర ప్రభుత్వం పేదల పొట్ట కొడుతోంది

గాంధీ పేరును పథకం నుంచి తొలగించడం దుర్మార్గమని విమర్శించారు. కొత్తగా ప్రతిపాదించిన బిల్లులో ను రద్దు చేసి మరో పేరుతో పథకం తెచ్చే ఆలోచన ఉందని, పనిదినాలు పెంచుతున్నట్టు చెప్పినా నిధుల భారం మాత్రం రాష్ట్రాలపై 40 శాతం మోపుతున్నారని తెలిపారు.

సర్పంచ్ అభ్యర్థిపైకి ట్రాక్టర్ ఎక్కించి హత్యాయత్నం.. పిరికిపందలు అంటూ కేటీఆర్ ఫైర్

ప్రస్తుతం కేంద్రం భరించే ఖర్చును తగ్గించి రాష్ట్రాలపై అదనపు భారం వేయడం అన్యాయమని, దీంతో పేదలకు హక్కుగా లభించే పని అవకాశాలు బలహీనపడతాయని అన్నారు. కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయించినా, విధాన మార్పులతో పథకం అసలు ఉద్దేశమే దెబ్బతింటోందని సీతక్క స్పష్టం చేశారు.

# భోగాపురంలో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుసిటీ..




విజయనగరం జిల్లా భోగాపురంలో ఏర్పాటు చేయనుంది. 'జీఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ' పేరుతో రానున్న ఈ ప్రాజెక్టును రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రేపు విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో లాంఛనంగా ప్రారంభించనున్నారు. దేశంలో విమానయానం, ఏరోస్పేస్, రక్షణ రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ రంగాల మార్కెట్ విలువ 2034 నాటికి 57 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. అయితే, ఈ వేగానికి తగ్గట్టుగా నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో లేవు. దేశం ప్రస్తుతం పైలట్లు (12-15%), ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్లు, భద్రతా నిపుణుల కొరతను తీవ్రంగా ఎదుర్కొంటోంది. ఏటా కేవలం 8 వేల మంది ఏరోస్పేస్ ఇంజనీర్లు మాత్రమే పట్టభద్రులవుతున్నారు. ఇది మొత్తం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో 0.5 శాతమే కావడం గమనార్హం. ఈ నైపుణ్యాల కొరతను అధిగమించే లక్ష్యంతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో 160 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఎడ్యుసిటీని నిర్మించనున్నారు. ఇది ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు అంకితమైన దేశంలోని మొట్టమొదటి సమీకృత విద్యా, ఆవిష్కరణల కేంద్రంగా (ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్నోవేషన్ హబ్) నిలవనుంది. ఇందులో ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీల బ్రాంచ్ క్యాంపస్‌లు, పరిశోధన కేంద్రాలు, స్టార్టప్‌ల కోసం ఇంక్యుబేషన్ సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. మేకిన్ ఇండియా, జాతీయ విద్యా విధానం వంటి లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దనున్నారు. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు యావత్ భారతదేశాన్ని ఏవియేషన్, ఏరోస్పేస్ విద్య, ఆవిష్కరణలలో ప్రపంచస్థాయి లీడర్ గా నిలబెట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

## మొదటి పేజి తరువాయి

# సర్కార్‌తోపాటు వందేభారత్



అక్కడి ప్రజలు. ఆ రైలు ఏ సమయానికొస్తుంది, దాంట్లో ఎంతమంది ఉంటారనేది మొత్తం వారికి తెలుసు. సర్కారు సమాయానికొస్తుందా, ఖాళీ ఉంటదంటారా అని నిత్యం అక్కడివారు స్టేషన్? మాస్టారును అడిగే ప్రశ్నలివి. ఎందుకంటే దానికోసం ఎదురుచూసే ప్రయాణికులు అక్కడ కోకొల్లలు. గోదావరి ప్రజల జీవితాల్లో మమేకం: ఈ సర్కారు రైలు గోదావరి ప్రజల జీవనంలో ఎంతగా కలిసిపోయిందంటే దానిని వారి సొంత వాహనంలా చెప్పుకుంటారు వాళ్లు. ప్రతి మధ్య తరగతి వ్యక్తికి ఓ బతుకు బండిలా మారిపోయిందీ రైలు బండి. ఐదు దశాబ్దాలుగా ఉపాధి, విద్యా, ఆధ్యాత్మిక, పర్యాటక వంటి యాత్రలలో అలుపెరుగని సేవలనందించింది. ప్రస్తుతం దీనికి తోడుగా వందే భారత్ కూడా జిల్లా వాసులందరికి సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించటానికి ముందుకొస్తుంది. నిత్యం రద్దీతో: ఆంధ్రప్రదేశ్?, తమిళనాడు, పుదుచ్చేరి మీదుగా సర్కార్? ఎక్స్?ప్రెస్? సాగుతూ ఎందరో ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేస్తుంది. నిత్యం కొన్ని వందల మైళ్లు ప్రయాణించే ఈ రైలు కాకినాడ నుంచి చెంగల్?పట్టు వరకు 755 కి.మీ. 17 గంటల్లో చేరుతుంది. పుదుచ్చేరి వరకు 896 కి.మీ. సుమారు 20 గంటల్లో చేరవేసే సర్కారు ఎప్పుడూ కిక్కిరిసే ఉంటుంది. నిడదవోలు, తణుకు, అత్తిలి, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు ఈ ఉమ్మడి జిల్లాల మీదుగా ప్రయాణిస్తుంది. రాబోయే వందేభారత్ నరసాపురంలో మొదలై భీమవరం టౌన్ మీదుగా చెన్నై చేరుకుంటుంది. ఇలా తూర్పున సర్కార్ ఎక్స్‌ప్రెస్, పశ్చిమాన వందేభారత్ మొదలవుతుంది. సినీనటులకు ప్రియమైనదిగా: ఈ సర్కారు ఎక్స్?ప్రెస్? ప్రతిరోజూ వేల ప్రయాణికులతో పాటు వారి బాధల్ని, సంతోషాల్ని, ఆశయాల్ని కూడా తనతో మోసుకెళ్తుంది. అంతేకాదు ఎంతోమంది జీవితాల్లో జ్ఞాపకంగానూ మిగిలిపోయింది. మద్రాస్ కేంద్రంగా సినీ పరిశ్రమ నడుస్తున్న సమయంలో జంధ్యాల, బాపు, చిరంజీవి, బ్రహ్మానందం మొదలు త్రివిక్రమ్, సునీల్ వరకు ఈ సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లోనే తమ సినీ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. ఇలా ఎంతోమంది కళాకారులు ఆ జ్ఞాపకాలను, సర్కారుతో ఉన్న అనుబంధాన్ని నేటికీ పంచుకుంటున్నారు. ఉపాధి నుంచి ఆధ్యాత్మికం వరకు: ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ప్రతిరోజూ 1200 వందల ప్రయాణికులు ఈ రైలు మార్గం ద్వారా చెన్నైతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులకు ఇది ప్రధాన ఆధారంగా మారింది. భీమవరం టౌన్, ఆకివీడు కేంద్రంగా ఈ ఉత్పత్తుల రాకపోకలు కొనసాగిస్తున్నారు. తీర్థ యాత్రలకు వెళ్లాలనుకునే వారికి నేనున్నానంటూ ఆదుకుంటుందీ సర్కార్?. రాజధాని, తిరుపతి, విజయవాడ, నాగపట్నంలోని ఆలయాలను సందర్శించాలనుకునే వారు చౌక ప్రయాణంగా దీనినే ఎంచుకుంటున్నారు. ముఖ్య నగరాల మీదుగా వస్తున్నందున ఉద్యోగరీత్యా పెద్ద పట్టణాల్లో ఉంటున్న వారు వారంతాల్లో సొంతూళ్లకు రావాలన్న దీనినే ఎంచుకుంటున్నారు. వందేభారత్?తో మరింత ఉపశమనం: సర్కార్?తోపాటు వందేభారత్? అందుబాటులోకి రావడం వల్ల ప్రయాణికులకు మరింత సులభమవుతుంది. చేరుకోవాల్సిన గమ్యాలకు తక్కువ సమయంలో చేరుకుంటున్నారు. ఆర్థిక, సామాజిక, వాణిజ్య రంగాల్లో అభివృద్ధికి అనుగుణంగా జిల్లాలో అనువైన రవాణా సౌకర్యం లేదు. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, ఆరోగ్య అవసరాల నిమిత్తం విజయవాడ, చెన్నై వంటి పెద్ద పట్టణాలకు సర్కార్?లో 16 గంటలు ప్రయాణం చేస్తున్నారు. కానీ వందేభారత్‌లో 8 నుంచి 9 గంటల్లో వెళ్తున్నారు. దీంతో ఉద్యోగులు, వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర సహాయ మంత్రి ప్రారంభం: వేగంగా ప్రయాణిస్తూ అందరి సమయాన్ని ఆదా చేస్తున్న ఈ వందేభారత్?ను సోమవారం కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ ప్రారంభించారు. నరసాపురం-చెన్నై సెంట్రల్‌గా మధ్యాహ్నం ఒంటి గంటకు నరసాపురం స్టేషన్లో శ్రీనివాస వర్మ జెండా ఊపారు. ఇప్పుడు ప్రారంభించిన వందేభారత్? రైలు 20678 నంబరుతో నరసాపురం నుంచి మధ్యాహ్నం 2.45కు మొదలై రాత్రి 11.45 గంటలకు చెన్నై సెంట్రల్ స్టేషన్‌కు చేరుతుంది. చెన్నై నుంచి ఉదయం 5.35కు 20677 నంబరుతో బయలుదేరి మధ్యాహ్నం 2.10 గంటలకు నరసాపురానికి చేరుతుంది.

# బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబీన్ సిన్హా బాధ్యతలు

## మొదటి పేజి తరువాయి




తర్వాత నితిన్ నబీని కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అమిత్ షా స్వయంగా తొడ్కొని వెళ్లి కుర్చీలో కూర్చొబెట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పుష్పాలు అందించిన కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఆదివారమే బిహార్‌కు చెందిన 45 ఏళ్ల నితిన్ నబీన్ సిన్హాను పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించినట్లు బీజేపీ ప్రకటించింది. ఈ మేరకు పార్లమెంటరీ బోర్డు నిర్ణయించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటించారు. రాష్ట్రాల్లో కాకుండా జాతీయస్థాయిలో ఇలాంటి నియామకం ఇది రెండోసారి. గతంలో నడ్డా కూడా ఇలాంటి పదవిలోకి మొదట వచ్చారు. ప్రస్తుతం జాతీయ అధ్యక్షుడిగా ఆయన పదవీకాలం ఇప్పటికే ముగియగా పొడిగింపులో ఉన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బిహార్ సరిహద్దుల్లోని బంగాల్ ప్రాంతంలో ప్రభావం చూపే ఉద్దేశంతో ఇప్పుడు సిన్హాను అనూహ్యంగా తెరమీదికి తెచ్చినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. వచ్చే జనవరి 14 తర్వాత సిన్హాను లాంఛనంగా పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకొనున్నట్లు తెలుస్తోంది. దీంతో చిన్నవయసులోనే పార్టీ పగ్గాలు చేపట్టినవారిలో ఒకరిగా, బిహార్ నుంచి పార్టీలో ఆ స్థాయికి చేరిన తొలినేతగా ఆయన రికార్డ్ సృష్టించనున్నారు. కాగా, ఏప్రిల్‌లో జరగబోయే పార్టీ జాతీయ మండలి సమావేశం ఆయన ఎన్నికను ధ్రువీకరించనుంది.

### ఓటమి తెలియని నాయకుడు

బిహార్?లోని కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. ఇటీవలి ఎన్నికల్లో బిహార్‌లోని బాంకీపుర్ నుంచి ఐదోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రముఖ సినీనటుడు శత్రుఘ్నసిన్హా కుమారుడు లవ్‌సిన్హాపై 84వేల ఓట్ల భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. అంతకుముందు పార్టీ యువమోర్చా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఛత్తీస్‌గఢ్ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా పనిచేసి అక్కడ బీజేపీని అధికారంలోకి తేవడంలో కీలకపాత్ర పోషించారు. ఆయన తండ్రి నబీన్‌కిశోర్ ప్రసాద్ సిన్హా బిహార్ బీజేపీలో పెద్దనేతగా గుర్తింపు పొందారు. 2005లో తండ్రి ఆకస్మిక మరణంతో నితిన్ 26 ఏళ్ల వయసులో రాజకీయాల్లోకి ప్రవేశపెట్టారు. 2006లో జరిగిన ఉప ఎన్నికలో తొలిసారి గెలిచిన ఆయన ఆ తర్వాత, ఎన్నడూ ఓటమి చవిచూడలేదు. 1980 మే 23న రాంచీలో జన్మించిన నబీన్‌సిన్హా విద్యాభ్యాసం దిల్లీలో పూర్తయింది.

### బిహార్ బీజేపీ చీఫ్?గా సంజయ్?

మరోవైపు బిహార్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా సంజయ్ సరోగయ్?ను నియమించింది అధిష్ఠానం. తక్షణమే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని ఈ మేరకు జేపీ నడ్డా నియమించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ వెల్లడించారు. గతంలో బిహార్ ప్రభుత్వంలో మంత్రిగా సేవలందించిన ఆయన, ధర్భంగా నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

# కాంగ్రెస్ నేతల దాడిపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం...

## మొదటి పేజి తరువాయి

వ్యక్తం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ నేతలు అధికార మదంతో విర్రవీగుతూ ప్రత్యర్థులపై భౌతిక దాడులకు పాల్పడటం పిరికిపంద చర్యగా ఆయన ఖండించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని,కాంగ్రెస్ నేతల దౌర్జన్యాలు రోజురోజుకూ శృతి మించుతున్నాయని కేటీఆర్ మండిపడ్డారు.సోమార్‌పేట్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన బిట్ల బాలరాజు ఫలితాల అనంతరం తన కుటుంబ సభ్యులు,అనుచరులతో కలిసి ఇంటి ముందు కూర్చుని ఉన్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది.ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి, స్థానిక మండల అధ్యక్షుడు సాయిబాబా ట్రాక్టర్‌తో అక్కడికి వచ్చి బీభత్సం సృష్టించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది, నన్ను ఎవరూ ఏం చేయలేరు" అంటూ విర్రవీగుతూ నిల్చున్న వారిపైకి ట్రాక్టర్ ఎక్కించి ఢీ కొట్టినట్లు బాధితులు చెబుతున్నారు. ఈ దాడిలో బీఆర్ఎస్ అభ్యర్థి బిట్ల బాలరాజుతో పాటు ఆయన అనుచరులకు తీవ్ర గాయాలు కాగా, స్థానికులు వెంటనే స్పందించి వారిని ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, పోలీసుల జోక్యంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.ఈ ఘటన విషయం తెలుసుకున్న వెంటనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు ఫోన్ చేసి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాయపడిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేసి, పార్టీ వారి వెన్నంటే ఉంటుందని, అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. బాధితులకు అవసరమైన అన్ని సహాయాలు అందించాలని స్థానిక నాయకత్వాన్ని ఆదేశించారు. అనంతరం కేటీఆర్ కామారెడ్డి జిల్లా ఎస్పీకి స్వయంగా ఫోన్ చేసి సోమార్‌పేట్‌లో జరిగిన ఘటనను వివరించారు. అధికారముంది కదా అని కాంగ్రెస్ నేతలు హత్యాయత్నాలకు పాల్పడుతుంటే పోలీసులు చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నిస్తూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేయాలని కఠినంగా డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై ఎలాంటి రాజకీయ ఒత్తిడులకు తావివ్వకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు కొనసాగితే బీఆర్ఎస్




శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని కేటీఆర్ హెచ్చరించారు. ప్రజలు, కార్యకర్తలు తిరగబడే పరిస్థితి వస్తే శాంతిభద్రతల సమస్య తీవ్రరూపం దాల్చుతుందని, అప్పుడు ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేయకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిస్తూ, గాడి తప్పిన కాంగ్రెస్ నేతలను కట్టడి చేయాల్సిన బాధ్యత పోలీసులదేనని తేల్చిచెప్పారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో చోటు చేసుకున్న ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది.

# దోహాలో తెలుగు వారి సందడి - ఘనంగా "సాంస్కృతిక సమ్మేళనం"

## మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ : ఖతార్ రాజధాని దోహాలో తెలుగు కళా సమితి "సాంస్కృతిక సమ్మేళనం" ఘనంగా జరిగింది. ఇండియన్ కల్చరల్ సెంటర్? ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు ఈ కార్యక్రమం నిర్వహించారు. కొత్తగా ఎంపికైన నూతన కార్యవర్గం ఈ కార్యక్రమం నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత రాయబారి కార్యాలయంలో కమ్యూనిటీ విభాగాధిపతి వైభవ్ ఏ తాండలే, ఎపెక్స్ బాడీ అధ్యక్షులు ఏ.పీ. మణికంఠన్ - షాన్ వాస్ బావ -, అబ్దుల్ రెహ్మాన్ - హాజరయ్యారు. పండుగ వాతావరణం చూసి అతిథుల ఆనందం : పుట్టిన ఊరుకు దూరంగా ఉన్నా మాతృభాషను, సంప్రదాయాలను సంరక్షిస్తున్న తెలుగు సమాజానికి అతిథులు అభినందనలు తెలిపారు. పిల్లలు, యువత, పెద్దలు కలిసి ఒక కుటుంబంలా ఈ కార్యక్రమంలో పాల్గొనడం చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు భవిషత్?లో మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తుంటే అందరిలో కొత్త ఉత్సాహం వస్తుందని, సొంతవాళ్లకు దూరంగా ఉన్నామని బాధ పోతుందని వారు అభిప్రాయపడ్డారు. చివర్లో ఇంద్రజాల ప్రదర్శన ప్రత్యేక అక్షర్షణ : కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకునేలా సాగాయి. చిన్నారుల కూచిపూడి నృత్యంతో ప్రారంభమైన వేడుకలో జానపద నృత్యాలు, శాస్త్రీయ సంగీత




ప్రదర్శనలు, ఆధునిక నృత్యాలు వరుసగా ప్రేక్షకులను అలరించాయి. చివర్లో ఇంద్రజాల ప్రదర్శన ప్రత్యేక అక్షర్షణగా నిలచింది. చిన్నారుల నృత్యాలు, ఇంద్రజాల ప్రదర్శనను ప్రేక్షకులు ఆహ్వాదిస్తూ చప్పట్లతో ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఖతార్?లోని తెలుగువారు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇండియన్ కల్చరల్ సెంటర్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులైన శాంతను దేష్పాండే, అబ్రహం జోసెఫ్, ఆఫ్జాల్ అబ్దుల్ మాజిద్, ప్రదీప్ పిళ్ళై, బిశ్వజిత్ బెనర్జీ, రాకేష్ వాఘ్, రవీంద్ర ప్రసాద్, సందీప్, వెంకప్ప, నందిని కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఉత్సాహపరిచారు. అంతే కాకుండా కమ్యూనిటీ పెద్దలు ప్రసాద్, కృష్ణ కుమార్, శంకర్ గౌడ్-, ఖాజా నిజాముద్దీన్-, అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్-, నరసింహం-, ప్రవీణ లక్ష్మి , రమేష్ అందరు విచ్చేసి ఈ కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చారు. ఇటువంటి కార్యక్రమాలు భవిషత్?లో మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. కొత్త కార్యక్రమాలను త్వరలో నిర్వహిస్తాం : విదేశాల్లో తెలుగు సంస్కృతిని నిలబెట్టేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలుగు కళా సమితి అధ్యక్షుడు మలిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ ప్రకటించారు. మరో కొత్త కార్యక్రమాలను త్వరలో నిర్వహిస్తామని సభా వేదికగా ప్రకటించారు. సమయం తక్కువైనా, సంకల్పం బలంగా ఉంటే అసాధ్యం కూడా సుసాధ్యంగా మారుతుందని అన్నారు." "మాతృభూమికి దూరంగా ఉన్నా మా మూలాలను మర్చిపోలేదు. మన భాష, సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేసుకుంటూ ఖతార్?లో ఉన్న మేమంతా ఒకే కుటుంబం అనేలా ఈ వేడుక నిర్వహించాం. ఈ వేడుకను విజయవంతం చేసిన వారందరికి కృతజ్ఞతలు. రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాం. అందుకు మీ అందరి సహకారం కావాలి" - మలిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ, తెలుగు కళా సమితి అధ్యక్షుడు ప్రేక్షకులకు హృదయపూర్వక ధన్యవాదాలు : ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన తెలుగు కళా సమితి కార్యవర్గ సభ్యులైన సత్యనారాయణ బుచ్చయ్య, సాహిత్య జ్యోత్స్న, హేమ సత్య రేఖ, నాయుడు, నరేష్ కుమార్, ప్రవీణ్ కుమార్, వెంకట నారాయణ రాజు, శంకర్?కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వాలంటీర్లకు, స్పాన్సర్లకు, ప్రేక్షకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# వ్యవసాయ వర్సిటీ ప్రగతి నివేదిక విడుదల

తెలంగాణ రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయం విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య సోమవారం లోక్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ మల్లారెడ్డి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా పి జె టి ఏ యు ప్రగతి నివేదికను గవర్నర్ విడుదల చేశారు. పి జె టి ఏ యు సాధిస్తున్న ప్రగతిని గవర్నర్ అభినందించారు. ప్రవేశాల్లో వ్యవసాయ కూలీల పిల్లలకు 15 శాతం సీట్లు కేటాయించడాన్ని గవర్నర్ ప్రశంసించారు.

### సర్పంచ్ అభ్యర్థిపైకి ట్రాక్టర్ ఎక్కించి హత్యాయత్నం.. పిరికిపందలు అంటూ కేటీఆర్ ఫైర్

అదేవిధంగా ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో పి జె టి ఏ యు 37వ ర్యాంకు నుండి 24 వ స్థానానికి ఎగబాకడంపట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ మంచి పనితీరు



కనపరచాలని, అత్యుత్తమ ర్యాంకులు సాధించాలని గవర్నర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న మూడు బ్యాచ్ లకి కలిపి ఒకే స్నాతకోత్సవాన్ని ఫిబ్రవరి 2026 లో నిర్వహించడానికి అనుమతి ఇవ్వాల్సిందిగా అల్దాస్ జానయ్య చేసిన విజ్ఞప్తిని గవర్నర్, ఛాన్స్ లర్ అంగీకరించారు. త్వరలోనే స్నాతకోత్సవం తేదీలను ఖరారు చేస్తామని హామీ ఇచ్చారు. 2026 ఫిబ్రవరిలో మూడు బ్యాచ్ లకు చెందిన 2800 యూజీ, పీజీ, పీహెచ్డీ విద్యార్థులకు గవర్నర్, ఛాన్స్ లర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా పట్టాలు అందజేయనున్నట్లు అల్దాస్ జానయ్య తెలిపారు.

కదిలించే వార్త తెలుగు దినపత్రిక
మంగళవారం- 16 - డిసెంబర్ - 2025

# వైసిపి కోటి సంతకాల జాతర

## ర్యాలీలో పాల్గొన్న పులివెందుల వైసీపీ నాయకులు





పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 15 :** మెడికల్ కాలేజీ ప్రైవేటికరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రతులను సోమవారం సెంట్రల్ ఆఫీసుకు చేరుస్తున్న సందర్భంగా కడపలో జరిగిన ర్యాలీ లో పులివెందుల నియోజకవర్గ వైసిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వేల్పుల రాము, మున్సిపల్ కో ఆప్షన్ సమీముల్లా, చంద్రమౌళి, కనక, సంపత్, నాగరాజు, భాస్కర్, వైసిపి నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి సూచనల మేరకు కోటి సంతకాల సేకరణ ర్యాలీకి పులివెందుల వైసీపీ నాయకులు పాల్గొనడం జరిగిందని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం విజయవంతం అయినట్టు తెలిపారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో పేద విద్యార్థులకు వైద్య విద్య, అలాగే ప్రజలకు వైద్యం దూరమవుతుందని ఆరోపించారు.వైసీపీ హయాంలో 17 మెడికల్ కాలేజీలను తీసుకొచ్చామని, వాటిలో ఐదింటిని పూర్తి చేశాం. ఆ ఐదింటిలో తమ హయాంలోనే అడ్మిషన్లు కూడా పూర్తి చేశామన్నారు. అయితే వైసీపీ హయాంలో కాలేజీలనే కట్టలేదని టీడీపీ నాయకులు దుర్మార్గమైన ఆరోపణలు చేశారని మండిపడ్డారు. కావాల్సిన వాళ్లకు మెడికల్ కాలేజీలను కట్టబెట్టేందుకు పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ వైపు చంద్రబాబు అడుగులు వేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సప్తగిరి లో దర్శనం సర్వ పాప హరణం

## టీటీడీ భక్తులకు సప్తగిరుల ప్రదక్షిణకు అవకాశం కల్పించాలి

## టీటీడీ మాజీ బోర్డు సభ్యులు ముర్రం శెట్టి రాములు




తిరుపతి **కదిలించే వార్త డిసెంబర్ 15 :** కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం ప్రతిరోజు వేలాదిగా భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలివస్తున్నారని వీరికి ఎంతో పవిత్రమైన మహిమాన్వితమైన సప్తగిరుల ప్రదక్షిణ అవకాశాన్ని టిటిడి కల్పించాల్సిన అవసరం ఉందని టీటీడీ మాజీ బోర్డు సభ్యులు ముర్రంశెట్టి రాములు విజ్ఞప్తి చేశారు తిరుపతి ప్రెస్క్లబ్లో సోమవారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సప్తగిరుల పరివాహక ప్రాంతం దాదాపు 300 కిలోమీటర్లకు పైగా ఉందని దీని చుట్టూ అనేక పురాతనమైన మహిమాన్వితమైన ఆలయాలు మనకు కనిపిస్తాయని అన్నారు. భక్తులకు సప్తగిరుల ప్రదర్శన సౌకర్యమును ట్రావెల్స్ ఏర్పాటు చేసి చూపినట్లయితే భగవంతుని ప్రాశస్త్యం మరింత విస్తరిస్తుందన్నారు. టీటీడీ యాజమాన్యం ఏరియల్ సర్వే నిర్వహించి సరైన మార్గ సూచికలను ఏర్పాటు చేసి తిరుమలకు వచ్చే భక్తకోటికి సప్తగిరుల ప్రదర్శన చేసుకుని అవకాశం కల్పించాలని కోరారు. ఎంతో విశేషంగా ప్రసిద్ధి కలిగిన పుణ్యతీర్థాలను స్వామివారి సమస్త తీర్థాలను ప్రదర్శిని చేసి జన్మ ధన్యం చేసుకునేలా టీటీడీ ఏర్పాటు చేయాలని వారు సూచించారు. వకుల ట్రావెల్స్ పేరుతో ఈ యాత్రను ఏర్పాటు చేస్తే భక్తులు సంతోషిస్తారని తెలిపారు. తాను సౌత్ ఇండియా నంద వంశ వ్రగ్య ప్రశ్నలు ఏర్పాటు చేసి వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు శ్రీకృష్ణుని జన్మకు కారణమైన వసుదేవుడు క్షత్రియ వంశమునకు చెందిన వాడని పెంచిన తండ్రి నందుడు, వైశ్య జాతికి చెందిన వాడని తెలిపారు. నమస్తే కనుక శ్రీవారి వైష్ణవాలయాలలో యాదవులకు వైశ్యులకు పరిపాలన ప్రాతినిధ్యంలో భాగస్వామ్యం కల్పించాలని ఆయన కోరారు ఈ విలేకరుల సమావేశంలో దిండుకుర్తి నరసింహులు మహేష్ ప్రకాష్ ను పాల్గొన్నారు

# సిఐటియు 18వ జాతీయ మహాసభల

# సిద్ధీకరణకు జెండా ఆవిష్కరణ.........

## జిల్లా అంతా వాడవాడలా సిఐటి జెండా ఆవిష్కరణలు.....




**కదిలించే వార్త డిసెంబర్ 15 :** సిఐటియు 18వ జాతీయ మహాసభలను విజయవంతం చేయడానికి నడుపుతున్న ప్రచారం భాగంగా, నేడు ఉదయం సిఐటియు తిరుపతి జిల్లా కార్యాలయంలో జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వీఎస్ మణ్యం జెండాను ఎగురవేశారు. 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్న ఈ మహాసభలు సిద్ధీకరణ కోసం రాష్ట్రం అంతటా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. జెండా ఆవిష్కరణ సందర్భంగా, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్. జయచంద్ర, ప్రధాన కార్యదర్శి టి. సుబ్రమణ్యం మాట్లాడుతూ, సిఐటియు 1970లో కలకత్తాలో స్థాపించబడి, స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తున్నది

**ప్రముఖ శ్రామిక సంఘం అని గుర్తు చేశారు.**

నేటి సందర్భంలో, ప్రస్తుతం సిఐటియు ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ మరియు సరళీకరణ వంటి విధానాలకు వ్యతిరేకంగా, మరియు కార్మిక వర్గ ప్రయోజనాలకు హానికరమైన శ్రమ సంబంధిత చట్టాల మార్పులకు వ్యతిరేకంగా సంఘటిత పోరాటం చేపట్టిందని నాయకులు వివరించారు. వారు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం29 లేబర్ కోడ్ ద్వారా శ్రమ చట్టాల్లో చేపట్టనున్న మార్పులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇవి ఎనిమిది గంటల పని దినం వంటి కార్మికుల ప్రాథమిక హక్కులను బలహీనపరిచారు. రాజ్యాంగానికి విరుద్ధంగా లేబర్ కోడ్స్ తీసుకురావడం జరిగింది. సిఐటియు దేశంలోని అన్ని శ్రమజీవి వర్గాల మధ్య ఐక్యతను బలోపేతం చేయడానికి మరియు ప్రజాస్వామ్య, లౌకిక విలువలు మరియు సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడానికి విశాఖపట్నంలో జరగనున్న మహాసభలు ఒక కేంద్ర బిందువుగా ఉంటాయి. జిల్లాలో ఉన్న అందరు కార్మికులు తన ఇళ్ల ముందర మరియు వాడవాడలోనా జండాలు ఎగరవేయాలని పిలుపునివ్వడం జరిగింది. శ్రమజీవుల హక్కులు, ప్రజాస్వామ్యం మరియు సామాజిక న్యాయం కోసం జరుగుతున్న ది. ఈ మహాసభలు జయప్రదం కోసం తరలిరావాలని విజ్ఞప్తి చేస్తున్నాం..... అభినందనలతో ఎస్ జయచంద్ర జిల్లా అధ్యక్షులు టి సుబ్రమణ్యం జిల్లా ప్రధాన కార్యదర్శి.

# ఎస్వీ వైద్య కళాశాలలో

# అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి



తిరుపతి **కదిలించే వార్త డిసెంబర్ 15 :** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని తిరుపతిలోని వైద్య కళాశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ వి. వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు మాట్లాడే ప్రజల కోసం, మద్రాసు ప్రెసిడెన్సీ నుండి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించారన్నారు 1952 అక్టోబరు 19న మద్రాసులో మహర్షి బులుసు సాంబమూర్తి గారి ఇంట్లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. 58 రోజుల నిరాహార దీక్ష అనంతరం,1952 డిసెంబర్ 15న ఆయన ప్రాణాలు అర్పించారన్నారు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజుల ఆయన ఆమరణ త్యాగం ఆంధ్రలో పెద్ద ఎత్తున నిరసనలు, అల్లర్లకు దారితీసి, చివరకు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు, ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావానికి దారితీసింది, ఫలితంగా 1953 అక్టోబరు 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. ఇది దేశవ్యాప్తంగా భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు దోహదపడిందన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు డాక్టర్ సత్యనారాయణ మూర్తి, డాక్టర్ జగదీష్ బాబు, ఉమాదేవి అసిస్టెంట్ డైరెక్టర్, పద్మజ పరిపాలన అధికారి, ముని కేశవులు, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏటుకూరి గిరిబాబు, గోవిందు, వెంకటేశ్వర్లు, ఎస్వీ వైద్య కళాశాల పరిపాలన సిబ్బంది, ఎస్వీ వైద్య కళాశాల పి ఆర్ ఓ. వీర కిరణ్ తదుతరులు పాల్గొన్నారు.

# తిరుపతి రేణిగుంట సర్కిల్లో అటల్ బిహారీ వాజ్పేయి నూతన విగ్రహావిష్కరణ



రేణిగుంట **కదిలించే వార్త డిసెంబర్ 15 :** మాజీ ప్రధాని జాతీయ నాయకుడికి జాతీయ గౌరవం శతజయంతి సందర్భంగా ఘన నివాళులు భారతదేశ రాజకీయ చరిత్రలో అజరామరమైన ముద్ర వేసిన, భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి గారి 100వ శతజయంతి సందర్భంగా తిరుపతి నగరంలోని రేణిగుంట సర్కిల్లో ఆయన నూతన విగ్రహాన్ని అత్యంత ఘనంగా ఆవిష్కరించారు. దేశభక్తి, విలువలతో కూడిన రాజకీయాలకు ప్రతీకగా నిలిచిన మహానేతకు ఈ విగ్రహావిష్కరణ ఘన నివాళిగా నిలిచింది. ఈ కార్యక్రమం తిరుపతి నగరానికి మాత్రమే కాకుండా రాష్ట్ర రాజకీయ చరిత్రలోనూ ఒక చారిత్రక ఘట్టంగా నిలిచింది ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు మాధవ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు వేదికపై ప్రముఖ నాయకులు ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ జనసేన పార్టీ సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీ భాను ప్రకాష్ రెడ్డి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కోలా ఆనంద్ తిరుపతి ఎంపీ శ్రీ వరప్రసాద్ బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు శ్రీ సామంచి శ్రీనివాస్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కూటమి ముఖ్య నేతలు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా విజయవంతం చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి గారు భారతదేశానికి ఒక ప్రధాన మంత్రి మాత్రమే కాదని దేశ ఆత్మగౌరవానికి సమన్వయ రాజకీయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. విభిన్న భావజాలాల మధ్య సమతుల్యత సాధిస్తూ దేశాన్ని ఏకం చేసిన నాయకత్వం వాజ్పేయి గారిదేనని కొనియాడారు వాజ్పేయి పాలనలో దేశం అభివృద్ధి పథంలో దృఢంగా ముందుకు సాగిందని నాయకులు గుర్తు చేశారు. ముఖ్యంగా "సువర్ణ చతుర్భుజం" వంటి మహత్తర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు భారతదేశ ఆర్థిక పురోగతికి బలమైన పునాదిగా నిలిచాయని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, జాతీయ భద్రత, మౌలిక సదుపాయాల రంగాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటికీ దేశానికి మార్గదర్శకంగా ఉన్నాయని వివరించారు వాజ్పేయి రాజకీయాలు కాదుఆయన దేశభక్తి, విలువలు, ప్రజాస్వామ్య పట్ల నిబద్ధతే మనకు మార్గదర్శకం అని ఈ సందర్భంగా నాయకులు వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో హుందాతనం మాటలో సంయమనం, చర్యల్లో పారదర్శకత వంటి విలువలు ఆయన పాలనకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచాయని అన్నారు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు, యువత, విద్యార్థులు హాజరై మహానేతకు ఘనంగా నివాళులు అర్పించారు. వేదికంతా జాతీయ భావంతో ప్రజాభిమానంతో నిండిపోయింది. వాజ్పేయి నూతన విగ్రహావిష్కరణతో తిరుపతి నగరం మరోసారి దేశభక్తి, అభివృద్ధి సంకల్పానికి కేంద్రబిందువుగా మారిందని పలువురు అభిప్రాయపడ్డారు వాజ్పేయి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని నియోజకవర్గంతో పాటు రాష్ట్రాభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని కూటమి నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పారదర్శక పాలన ప్రజల సంక్షేమం దేశాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, జిల్లా కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అటల్ బిహారీ వాజ్పేయి గారి శతజయంతి సందర్భంగా నిర్వహించిన ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం ప్రజల్లో జాతీయ భావాన్ని మరింత బలోపేతం చేసిన ఘట్టంగా నిలిచింది

# వేడుకగా స్త్రీల క్రిస్మస్ ఆరాధన ఉత్సవాలు

## బైబిల్ గ్రంథంలో స్త్రీలకు ప్రత్యేక స్థానం

## డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్



తిరుపతి **కదిలించే వార్త డిసెంబర్ 15 :** యూఏఈ దేశం బర్ దుబాయ్ నందు గల గ్రాండ్ ఎక్సల్ సర్ హోటల్ నందు యోహోవా షాలోమ్ ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో జరిగిన స్త్రీల క్రిస్మస్ ఆరాధన వేడుకల కు బిషప్స్ దయాసిస్ అఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ముఖ్య ప్రసంగీకులుగా విచ్చేసారు. రెవరెండ్ సంపద రావు ఆడిదల అధ్యక్షత వహించగా, ప్రోగ్రాం కోఆర్డినేటర్ నీలా శామ్యూల్ రత్నం,ముఖ్య అతిథిని పరిచయం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ప్రసంగిస్తూ స్త్రీలకు బైబిల్ గ్రంథంలో ప్రత్యేక స్థానం ఉందని ఏసుప్రభు వారు ఈ లోకంలో ఉన్నప్పుడు ఆయన చనిపోయి మూడవ దినము తిరిగి లేపబడును అనే నమ్మకాన్ని ఒక్క మద్దలేని యు సమాధి వద్ద నిరీక్షించి ఉన్నారని, అప్పటికే ఏసుక్రీస్తు తిరిగి లేచి అంతర్ధానమై నట్లు దేవదూతలు చెప్పడంతో అక్కడనుండి వచ్చేశారని. ఏసుక్రీస్తు మాటలను దృఢంగా విశ్వసించి అక్కడికి వచ్చి నిరీక్షించిన వారు కేవలం స్త్రీలే అని అన్నారు. .స్త్రీల సమాజ కమిటీ టీం వారు ప్రత్యేకమైన పాటలు పాడి దేవుని మైమారపించారు రన్నారు, అనంతరం స్త్రీల కమిటీ వారితో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో సహాయ కాపరి నల్లి మోహనరావు, వడ్లమూడి జోసఫ్ , స్త్రీల కమిటీ ఇంచార్జ్ ఇంజేటి మణి, యూత్ కమిటీ, స్త్రీల కమిటీ మరియు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# 17న పెన్షనర్స్ డే

## 15 మంది సీనియర్ పెన్షనర్స్ కు గల సత్కారం

తిరుపతి **కదిలించే వార్త డిసెంబర్ 15 :** ఈనెల 17వ తారీఖున ఏపీ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మంచినీళ్లు కుంట సమీపంలో ఉన్న శ్రీ పద్మావతి ప్రార్థన మందిరంలో బుధవారం ఉదయం 10 గంటలకు పెన్షనర్స్ డే లో ఘనంగా నిర్వహించుకోనున్నట్లు ఆ సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ జై రామలింగారెడ్డి తెలిపారు తిరుపతి ప్రెస్క్లబ్లో సోమవారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సమావేశానికి తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆర్డిఓ ఎమ్మార్వో తదితర అధికారులు ముఖ్య అతిథులుగా హాజరు కాలినట్టు వారు పేర్కొన్నారు. పెన్షనర్స్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఈ సమావేశంలో చర్చించునున్నామని తెలిపారు. అలాగే సీనియర్ పెర్షనర్స్ 15 మందిని సత్కరించు నన్నామని ఆయన తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్స్ ఇవ్వాల్సిన ఐదు డిఏ లో ఒకటి ఏ మాత్రం ప్రకటించిందని మిగిలిన డీఏలు ఎంతవరకు ఇవ్వలేదని ఎన్నికలలో ఇచ్చిన హామీని విస్మరించిందని వారు పేర్కొన్నారు. పి అర్ సి విధానంలో కూడా పెంచినదారులకు అశోక్ గారిని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని వారు ఆవేదన చేశారు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్ విధానాన్ని సుప్రీంకోర్టు ద్వారా అమలు చేయించిన నకార జన్మదిన సందర్భంగా భారతదేశవ్యాప్తంగా ఆయన జన్మదిన పెన్షన్స్ డేగ నిర్వహించుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెన్షనర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ విలేకరుల సమావేశంలో పార్టీ సుబ్రహ్మణ్యం సుశీల వెంకటరావు రాజశేఖర సుబ్రమణ్యం రెడ్డిలు పాల్గొన్నారు

# ఎచ్చర్ల ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్

# నివాసానికి ఎమ్మెల్సీ నాగబాబు





రణస్థలం **కదిలించే వార్త డిసెంబర్ 15 :** స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఎన్ ఈ కుటుంబం హాజరైన పలువురు కూటమి నాయకులు జనసేనపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మరియు శాసనమండలి సభ్యులు కొణిదల నాగబాబు సోమవారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఎన్ ఈ ఆర్ గారి నివాసానికి విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే కుటుంబం స్వాగతం పలికి ఆత్మీయ సత్కారం చేసారు. తదుపరి కూటమి నాయకులను ఒక్కొక్కరిని పరిచయం చేసారు. నియోజకవర్గం అభివృద్ధికి సంబందించి పలు అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. నియోజకవర్గం అభివృద్ధికి కలిసి నడవాలని ఇరువురు నాయకులు నిర్ణయం తీసుకున్నారు.

# మండల కేంద్రంలో అభ్యుదయం సైకిల్ ర్యాలీ




రణస్థలం **కదిలించే వార్త డిసెంబర్ 15 :** డ్రగ్స్ వద్దు బ్రో అంటూ సైకిల్ తొక్కిన ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్?ని తీర్చిదిద్దాలనే కూటమి ప్రభుత్వ లక్ష్య సాధనకు అనుగుణంగా 'డ్రగ్స్ వద్దు బ్రో, సైకిల్ తొక్కు బ్రో' కార్యక్రమం రణస్థలం లో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత డ్రగ్స్ కు బానిసలు కావడం వల్ల జాతీయ సంపదకు, యువత భవిష్యత్తుకు నష్టం వాటిల్లుతోందన్నారు. డ్రగ్స్ కు బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ నిర్మూలకు ఏపీ ప్రభుత్వం యుద్ధభేరి మోగించిందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ పర్మన్ అహ్మద్ ఖాన్,ఎస్పీ మహేశ్వరరెడ్డి కూటమి నేతలు స్థానిక పోలీస్ సిబ్బంది, కార్యకర్తలు యువత విద్యార్థులు స్థానికులు, తదితరులు ఈ ర్యాలీలో అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీసిటీలో 'నో హెల్మెట్ నో ఎంట్రీ'

# నిబంధన అమలు ప్రారంభం.




శ్రీసిటీ **కదిలించే వార్త డిసెంబర్ 15 :** తిరుపతి ఎస్పీ ఆదేశాల మేరకు శ్రీసిటీ పోలీసులు శ్రీ సిటీ సెక్యూరిటీ సిబ్బంది సహకారంతో 'నో హెల్మెట్ నో పెట్రోల్' నిబంధన అమలు ప్రారంభించారు. ద్విచక్ర వాహనదారుల భద్రతను మరింత పటిష్టం చేయాలని లక్ష్యంగా సోమవారం ఉదయం నుంచి ఈ నిబంధనను శ్రీసిటీ అంతటా కఠినంగా అమలు చేశారు. దీనికి అదనంగా 'నో హెల్మెట్ నో ఎంట్రీ' నిబంధనను అమలు చేస్తూ, హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు శ్రీసిటీలోకి ప్రవేశం నిరాకరించారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంచి, బాధ్యతాయుతమైన ప్రయాణ సంస్కృతిని ప్రోత్సహించడమే దీని లక్ష్యంగా అధికారులు పేర్కొన్నారు.నిబంధనల అమలులో భాగంగా, స్థానిక సెంట్రల్ ఎక్స్ప్రెస్వేతో పాటు ప్రధాన కూడళ్ల వద్ద పోలీసు బృందాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి. హెల్మెట్ ధరించిన వాహనదారులను ఆపి అభినందనలు తెలియజేయగా, హెల్మెట్ లేకుండా ప్రయాణించిన వారిపై చట్ట ప్రకారం జరిమానాలు విధించారు.ఈ కార్యక్రమాన్ని శ్రీసిటీ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ సుధీర్ కుమార్ రెడ్డి, శ్రీసిటీ సెక్యూరిటీ చీఫ్ వై.రమేష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుబడి ఉందని, హెల్మెట్ ధరించడం ప్రాణ రక్షణకు అత్యంత కీలకమని పేర్కొంటూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి చేశారు.

# క్రికెట్ ఆటగాళ్లతో డబ్బు వసూలు అవాస్తవం

## ఆచానల్ వచ్చిన వార్త అవాస్తవం

## పిచ్, బాల్స్ కోసం వారు స్వచ్ఛంద విరాళాలు



ధర్మవరం **కదిలించే వార్త డిసెంబర్ 15 :**ధర్మవరం ప్రభుత్వ కళాశాల మైదానాంలో క్రికెట్ ఆడడానికి వస్తున్న క్రికెటర్లతో డబ్బు వసూలు చేస్తున్నారన్నది, కొంతమంది పనిగట్టుకొని ప్రచారమే తప్ప అందులో నిజం లేదని అది అవాస్తామని సోమవారం క్రికెర్ల తో మైదానంలో ఏర్పాటు చేసినసమావేశంలో భరత్ కుమార్ తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ తాను క్రికెట్ ఆడడానికి వచ్చిన అందరి క్రికెటర్లతో రూ. 200 డబ్బులు వసూలు చేస్తున్నాన్నది నిజం కాదని కొందరు తనమీద పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మైదానంలో సంవత్సరంలో రెండు సార్లు క్రికెట్ పిచ్ రెడీ చేయడానికి రూ. 50 వేలు, ఖర్చు అవుతుందని, అలాగే 90 ఓవర్స్ ఆడే బాల్స్ రూ. 600 అవుతుందని, అలాగే మ్యాట్, క్రికెట్ కిట్స్ తదితర క్రీడా సామాగ్రి అంతయు సి. ఎస్. ఆర్. ( కార్పొరేట్ సోషల్ రేప్రజెంటివ్) పద్ధతిలో పట్టణంలో దాతల ద్వారా సేకరించి,ఉత్తమ క్రికెట్ ఆటగాళ్ళను తయారు చేస్తున్నానని అన్నారు. కాగా మా టీముల్లో ఆడే క్రికెటర్లు ఉద్యోగులు, సాఫ్ట్ వేర్ ఉద్యోగులు, వ్యాపారస్తులు ఉన్నారని, వారే స్వచ్ఛందంగా, కేవలం బాల్స్, పిచ్ రెడీ కోసం వారె ఇచ్చారాని వారు కూడా ఇక్కడే ఉన్నారని, ఎవరైనా విచారించుకోవచ్చునని తెలిపారు.క్రికెట్ ఆటగాళ్ళకోసం సంధారఘవ అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారని తెలిపారు. ధర్మవరం క్రికెట్ అసోషియేషన్ అభివృద్ధి కోసం, మంత్రి సత్యాకుమార్, పరిటాల శ్రీరామ్ ను కలుస్తామన్నారు. కనుక మేము ఎవ్వరివద్ద డబ్బు వసూలు చేయలేదని, ఓ ఛానల్లో వచ్చిన కథనం అవస్తవమని, వస్తావాలు తెలుసుకొని టెలికాస్ట్ చేయాలని హితవు పలికారు. అలాగే తప్పుడు ఆరోపణలపై పోలీసులకు ఇప్పటికే ఫిర్యాదు చేసామని తెలిపారు.

# దర్శ ఇండస్ట్రీస్ ను ప్రారంభించిన

# తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



చంద్రగిరి **కదిలించే వార్త డిసెంబర్ 15 :** చంద్రగిరి మండలం నాగయ్యగారిపల్లి ఇండస్ట్రియల్ ఏరియా లో నూతనంగా ఏర్పాటు చేసిన దర్శ ఇండస్ట్రీస్ ను తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారుతుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా సత్కరించిన నిర్వాహకులు కూటమి నాయకులు కార్యకర్తలు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు

# ఘనంగా సర్దార్ వల్లభాయ్

# పటేల్ వర్ధంతి వేడుకలు బిజెపి నాయకులు




తిరుపతి **కదిలించే వార్త డిసెంబర్ 15 :** తిరుపతిలోని భారతదేశ ఐక్యకర్త, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా తిరుపతి లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు ఘనంగా వేడుకలను నిర్వహించారు. స్థానిక రాముల వారి దక్షిణ మాడ వీధివద్ద ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత ఏకతకు ప్రతీక అని రాజ్యాలను ఏకం చేసి ఒక శక్తివంతమైన భారతదేశ నిర్మాణానికి పునాది వేశారని పేర్కొన్నారు స్వతంత్ర భారతదేశంలో ఉప ప్రధానిగా హెూం శాఖ మంత్రిగా అనేక సంస్థానాలను దేశంలో విలీనం చేయడంతో పాటు దేశంలో చెలరేగుల అల్లర్లను అణిచివేసి ఉక్కుమనిషిగా పేరుపొందారని కొనియాడారు. ఆయన సేవలు యువతకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు చంద్రారెడ్డి గుండాల గోపీనాథ్ బిజెపి నార్త్ మండల అధ్యక్షుడు లోక ప్రభాకర్ నాయుడు, బిజెపి సెంట్రల్ మండల ఉపాధ్యక్షుడు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి బిజెపి యువమోర్చా నాయకులు అన్నారెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## హెల్మెట్ లేకుంటే ఇంధనం లేదు
## ప్రాణ భద్రతే లక్ష్యం డిఎస్పి నరసింహమూర్తి.



శ్రీకాళహస్తి కదిలించే వార్త డిసెంబర్ 15 : శ్రీకాళహస్తి పట్టణం సబ్ డివిజన్ పరిధిలోని డిసెంబర్ 15 తేదీ నుంచి అన్ని పెట్రోల్ బంకుల్లో ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోసే సమయంలో ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి తెలిపారు. అనంతరం నాలుగు మాడ వీధులలో తన సిబ్బందితో కలిసి దిశక్ర వాహనాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించని పక్షంలో పెట్రోల్ సరఫరా చేయవద్దని పెట్రోల్ బంక్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారికి ఫైన్లు విధించబడతాయని హెచ్చరించారు. ఇది శిక్ష కోసం కాదు, ప్రజల ప్రాణ భద్రత కోసమేనని, మా ఫైన్ కంటే మీ భద్రతే, మీ కుటుంబ భద్రతే మాకు ముఖ్యం అని తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి పోలీసులకు, సమాజానికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సిఐలు నాగార్జున రెడ్డి, ప్రకాష్ కుమార్, తిమ్మయ్య, ఎస్సైలు వెంకటేష్, రవికుమార్,వెంకటరమణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆహార పదార్థాల పంపిణీలో సమయపాలన పాటించండి
### కమిషనర్ ఎన్. మౌర్య.



తిరుపతిలో కదిలించే వార్త/ డిసెంబర్ 15 : కార్పొరేషన్ తిరుపతిలోని అన్న కాంటీన్లలో ఆహార పదార్థాలను ఒక నిర్ధిష్ట సమయంలో పంపిణీ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నిర్వాహకులను ఆదేశించారు సోమవారం నగరంలోని న్యూ బాలాజీ కాలనీలోని అన్న కాంటీన్ ను కమిషనర్ పరిశీలించారు. మీకు అందిస్తున్న ఆహారం బాగుందా సరిపడినంత వడ్డీస్తున్నారా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ టిఫిన్ భోజనం ప్రతి రోజు ఒక నిర్ధిష్ట సమయంలో పంపిణీ చేయాలని తెలిపారు ఆహార పదార్థాలు నాణ్యతతో వడ్డించాలని సూచించారు పరిసరాలను వంట పాత్రలను శు భ్రంగా ఉంచుకోవాలని తెలిపారు నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నిర్వాహకులను హెచ్చరించారు ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు

## "సిగ్గు శరం ఉంటే కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దు"
**మాజీ ఎమ్మెల్యేచల్లా ధర్మారెడ్డి వ్యాఖ్యలతో ఆత్మకూరులో రాజకీయ దుమారం**

**మహిళలు, గ్రామ ప్రజలపై అవమానమంటూ తీవ్ర ఆగ్రహం**



ఆత్మకూర్ / కదిలించే వార్త/ డిసెంబర్ 15 : ఆత్మకూరు మండల కేంద్రంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేసిన "సిగ్గు శరం ఉంటే కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దు" అనే వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారానికి దారితీశాయి. గ్రామ ఆడబిడ్డలు, మహిళలు ప్రత్యక్షంగా ఉన్న సభలోనే ఈ తరహా మాటలు ఉపయోగిస్తూ ఆత్మకూరు ప్రజలను అవమానించేలా మాట్లాడారని స్థానికులు, నాయకులు తీవ్రంగా తప్పుబడుతున్నారు. మహిళల గౌరవాన్ని కించపరిచే విధంగా, గ్రామ ప్రజలను తక్కువ చేసి మాట్లాడటం అనుచితమని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళలు ఉన్న వేదికపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం చల్లా ధర్మారెడ్డి రాజకీయ సంస్కృతికి నిదర్శనమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బీసీ బిడ్డగా సర్పంచ్‌గా గెలిచి ఆత్మకూరు గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా చేసిన పర్వతగిరి రాజుపై గతంలో చల్లా ధర్మారెడ్డి వ్యవహరించిన తీరును గ్రామ ప్రజలు గుర్తు చేస్తున్నారు. అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న ధర్మారెడ్డి, సర్పంచ్ పర్వతగిరి రాజును మూడుసార్లు సస్పెండ్ చేయించడం, అనేక కేసుల్లో ఇరికించడం ద్వారా గ్రామ అభివృద్ధిని అడ్డుకున్నారనే ఆరోపణలు మళ్లీ తెరపైకి వచ్చాయి.అప్పుడు ప్రజాసేవ చేస్తున్న సర్పంచ్‌ను వేధించిన వ్యక్తి, ఈరోజు ఏ ముఖం పెట్టుకుని వచ్చి ఆత్మకూరు ప్రజలకు సిగ్గు శరం గురించి ఉపన్యాసాలు ఇస్తున్నాడు?" అంటూ గ్రామస్థులు బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. ప్రజల తీర్పుతోనే గతంలో చల్లా ధర్మారెడ్డి ఓటమి పాలయ్యారన్న వాస్తవాన్ని ఆయన మరిచిపోయారా అంటూ చర్చించుకుంటున్నారు.

## మార్కెట్ లోకి "స్మైల్ ఎకో" ఉత్పత్తులు.
### లాంఛనంగా తరలించిన శ్రీసిటీ డైరెక్టర్ నిరీషా సన్నారెడ్డి.



శ్రీసిటీ కదిలించే వార్త/ డిసెంబర్ 15 : శ్రీసిటీలోని స్మైల్ ఎకో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఉత్పత్తులను మొట్టమొదటగా సోమవారం మార్కెట్ లోకి విడుదల చేశారు. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున పరుచూరి సమక్షంలో శ్రీసిటీ డైరెక్టర్ (సీఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి లాంఛనంగా కంపెనీ ఆవరణ నుంచి ఉత్పత్తుల వాహనాన్ని తరలించారు.వ్యక్తిగత పరిశుభ్రత ఉత్పత్తులు (శానిటరీ న్యాప్‌కిన్స్) తయారు చేసే ఈ కంపెనీ ఈ ఏడాది 5న మాజీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ఐటీ సలహాదారు, పద్మశ్రీ డాక్టర్ టి.హనుమాన్ చౌదరి చేతుల మీదుగా ప్రారంభమైంది. శరవేగంగా ఉత్పత్తులు మొదలుపెట్టి సుమారు 10 లక్షల రూపాయల విలువచేసే తొలి ఉత్పత్తులను విజయవాడకు పంపింది.ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యతతో కూడిన ఉత్పత్తులను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ తొలి ఉత్పత్తుల విడుదలతో వాణిజ్య కార్యకలాపాలకు శ్రీకారం చుట్టామని, రాబోయే రోజుల్లో మరిన్ని కొత్త ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. శ్రీసిటీలో అనుకూల పారిశ్రామిక వాతావరణం, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ మద్దతు తమ వ్యాపార అభివృద్ధిలో కీలకంగా నిలిచాయని పేర్కొన్నారు. స్మైల్ ఎకో ఉత్పత్తులు మార్కెట్ కు విడుదల పట్ల కంపెనీ ఎండీ, సిబ్బందికి నిరీషా సన్నారెడ్డి అభినందనలు తెలిపారు. స్థానికుడు, శ్రీసిటీ ఉద్యోగి నుంచి పారిశ్రామికవేత్తగా మల్లికార్జున పయనం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. స్థానిక యువతకు మరింత ఉపాధి కల్పించే దిశగా కంపెనీ ఇంకా వృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

## సి యస్ యస్ ఆర్ ఎస్ ఆర్ ఆర్ ఎమ్
## డిగ్రీ విద్యార్థుల పతకాల పంట



కమలాపురం కదిలించే వార్త/ డిసెంబర్ 15 : ఈ నెల 13 వతేది యోగి వేమన విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర్ కళాశాలల టోర్నమెంట్ లో భాగంగా సి యస్ యస్ ఆర్ యస్ ఆర్ ఆర్ ఎమ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించారు.ముఖ్యంగా పి. సంతోష్ కుమార్ డిగ్రీ మూడవ సంవత్సర బిబిఏ విద్యార్థి పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ లలో బంగారు పతకాలు, బాడీ బిల్డింగ్ లో రజతం సాధించాడు. పి. చందు సెకండియర్ బి ఎస్ సి విద్యార్థి పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ లో బంగారు పతకాలు సాధించాడు. కె.ప్రీతి ఫస్ట్ ఇయర్ బీకాం విద్యార్థిని పవర్ లిఫ్టింగ్ మరియు వెయిట్ లిఫ్టింగ్ లలో బంగారు పతకాలు సాధించింది. వి. మేరీ పవిత్ర ఫస్ట్ బీకాం వెయిట్ లిఫ్టింగ్ లో బంగారు పతకం, పవర్ లిఫ్టింగ్ లో సిల్వర్ పతకం సాధించింది. ఎన్. మహమ్మద్ జాఫర్ సెకండియర్ బీఎస్సీ విద్యార్థి పవర్ లిఫ్టింగ్ వెయిట్ లిఫ్టింగ్ లలో సిల్వర్ పతకాలు సాధించాడు. ఎస్ మొహమ్మద్ అశ్వక్ సెకండియర్ బీఎస్సీ విద్యార్థి బాడీ బిల్డింగ్ లో సిల్వర్ పతకం సాధించాడు. అలాగే షేక్ జమీర్ థర్డ్ బీఎస్సీ విద్యార్థి బాడీ బిల్డింగ్ లో రజత పతకం సాధించాడు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ సి.వి.రాజ గోపాల్ రెడ్డి , ప్రిన్సిపల్ డా. పల్లా కృష్ణ , జిమ్ కోచ్ వి. సుమన్ బాబు , ఫిజికల్ డైరెక్టర్ ఎస్ అద్భుత్ కుమార్ ఇతర అధ్యాపకులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## బీసీ రిజర్వేషన్ల పెంపుదల కై తెలంగాణ ఉద్యమం తరహాలో ముందుకు సాగుతాం: ఎంపీ రవిచంద్ర






వరంగల్ కదిలించే వార్త/ డిసెంబర్ 15 : బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని తమ పార్టీ గట్టిగా పోరాడుతున్నదని, ఇందుకోసం ప్రైవేట్ మెంబర్ బిల్లు కూడా ప్రవేశపెట్టడం జరిగినదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. అన్ని రంగాలలో వెనుకబడిన బీసీ వర్గాల సంక్షేమం, అభ్యున్నతికి బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన పదేళ్ల పాలనలో చిత్తశుద్ధితో కృషి చేశారని, రిజర్వేషన్స్ పెంపుదలకు కట్టుబడి ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే 2014 జూన్ 14వ తేదీన చట్టసభల్లో మహిళలు, ఓబీసీలకు 33 శాతం చొప్పున రిజర్వేషన్స్ కల్పించాలని కోరుతూ కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం, బీసీ జేఏసీల ఆధ్వర్యాన సోమవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం ఏర్పాటైంది. దీనికి సంఘీభావం ప్రకటిస్తూ ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనకు కేసీఆర్ నాయకత్వాన జరిగిన మహోద్యమం మాదిరిగానే బీసీల న్యాయమైన హక్కులు, రాజ్యాధికారంలో సముచితమైన వాటా కోసం బీఆర్ఎస్ పోరాడు తుందన్నారు. కుల గణనలో బీసీల జనాభాను తక్కువ చేసి చూపడం, కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడం,ఇతర 56 అంశాల గురించి ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ తమ పార్టీ ఉద్య మించిందన్నారు. దీనిని మరింత ఉధృతం చేయడంలో భాగంగానే కేసీఆర్ మార్గనిర్దేశనంలో పార్లమెంటులో ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందని ఎంపీ రవిచంద్ర వివరించారు. కాంగ్రెస్ నాయకులు, రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన 432 హామీలను నెరవేర్చకుండా "డైవర్షన్ పాలిటిక్స్"కు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. తమ పార్టీ ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుకు ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్,అటు కేంద్రంలోని బీజేపీ పాలకులు మద్దతు ప్రకటించడం అనివార్యమని, లేనిపక్షంలో వారు ద్రోహులుగా మిగిలిపోక తప్పదని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీకి "ఓట్ చోర్"అంశంపై ఉన్న ఆసక్తి బీసీ రిజర్వేషన్లు పెంచే విషయంలో ఇసుమంత కూడా చూపకపోవడం శోచనీయమన్నారు. కాంగ్రెస్, బీజేపీలు తల్చుకుంటే బీసీ రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడం సునాయాసంగా జరుగుతుందని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. ఆ పార్టీలకు బీసీలంటే చులకన భావం ఉన్నందునే తాము అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి గురవుతున్నామని ఎంపీ వద్దిరాజు ఆవేదన చెందారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన బిల్లు పార్లమెంటులో చర్చకు వచ్చినప్పుడు తెలంగాణకు చెందిన కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు వారి అధి నాయకత్వాలపై వత్తిడి పెంచి ఆమోదం పొందేలా చూడాలని ఎంపీ రవిచంద్ర కోరారు.దేశ జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలు రాజ్యాధికారంలో తమకు న్యాయమైన వాటా దక్కడం లేదన్న కడుపు మంటతో ఉన్నారని, కోపంతో రగిలిపోతున్నారని ఆయన చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో 42%, చట్టసభల్లో మహిళలతో పాటు 33 శాతం చొప్పున రిజర్వేషన్స్ అమలునకు కాంగ్రెస్, బీజేపీలు ముందుకు రానట్టయితే ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదని, మాడిమసైపోవడం ఖాయమని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.

# అంగన్వాడీల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను

**అంగన్వాడీలకు రూ.4.500లు ఉన్న**

**వేతనాన్ని11వేల 5వందలు చేసింది మేమే**

**అంగన్వాడీలకు సెల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో**

**ఎమ్మెల్యే పరిటాల సునీత**

**3మండలాల్లోని 187 మందికి**

**సెల్ ఫోన్లు అందజేసిన ఎమ్మెల్యే**

**16 మంది మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా**

**ఉన్నతీకరణ ధ్రువీకరణ పత్రాలు పంపిణీ**

**10వ తరగతి విద్యార్థులకు పరిటాల ట్రస్ట్ ద్వారా**

**మోడల్ టెస్ట్ పేపర్లు అందజేత**







రాప్తాడు నియోజకవర్గం,కదిలించే వార్త/ డిసెంబర్ 15 : అంగన్వాడీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు, సూపర్వైజర్లకు సెల్ ఫోన్లు అందజేశారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడీలు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ పరిధిలోని 179 మంది అంగన్వాడీలకు, 8మంది సూపర్వైజర్లకు సెల్ ఫోన్లు అందజేశారు. ఇదే కార్యక్రమంలో 15మంది గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. అలాగే బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు. అలాగే 16 మంది అంగన్వాడీ మినీ వర్కర్స్ కు మెయిన్ వర్కర్స్ గా ఉన్నతీకరణ అనుమతులు రాగా వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు కొన్ని సమస్యలపై ఎమ్మెల్యే సునీతకు వినతి పత్రం అందజేసారు. అంగన్వాడి టీచర్లకు ప్రస్తుతం 11వేల 5వందల రూపాయలు జీతం ఇస్తున్నారని.. పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. అలాగే తమకు మిగిలిన మహిళలతో సమానంగా ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. ప్రస్తుతం అంగన్వాడి వర్కర్లకు ఇచ్చిన సెల్ ఫోన్ లో కేవలం శాఖపరమైన యాప్స్ మాత్రమే కాకుండా అన్ని యాప్స్ ఓపెన్ అయ్యేవిధంగా చూడాలన్నారు. వీటిన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీ వ్యవస్థ మరింత మెరుగ్గా పని చేసేందుకు ఈ సెల్ ఫోన్లు అందజేసినట్టు చెప్పారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలను అందించడం, పిల్లల పోషణ, బరువు, ఎత్తు కొలతలు వంటి వాటిని నమోదు చేయడంతో పాటు ప్రతి రోజు బాల సంజీవని, పోషణ్ ట్రాకర్, మాతృవందన యోజన.దితర యాప్ ల ఆధారంగా సౌకర్యవంతంగా విధులు నిర్వర్తించాలనే ఆలోచనతో వీటిని అందజేస్తున్నట్టు చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో అంగన్వాడీలతో పాటు ఉద్యోగులు ఎవరూ ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం పని చేసిందన్నారు. అప్పట్లో4వేల 500రూపాయలు ఉన్న వేతనాన్ని 11వేల 5వందలకు పెంచింది.. ముఖ్యమంత్రి చంద్రబాబేనని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక న్యాయమైన డిమాండ్ల కోసం ధర్నాలు చేస్తే.. వారిపై ఉక్కుపాదం మోపాలని చూశారన్నారు. కనీసం వారు టెంట్లు వేసుకునేందుకు అవకాశం లేకుండా తాగునీరు కూడా లేకుండా చేశారన్నారు. ఆ సమయంలో అంగన్వాడీలు భిక్షాటన చేసిన విషయాన్ని కూడా నేను మర్చిపోలేదన్నారు. మీకు ఆ రోజు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రస్తుతం మీ సమస్యల్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామి ఇచ్చారు. గ్రామాల్లో బాల్య వివాహాల జరగకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కన్నబిడ్డల కంటే ఎక్కువగా మీరు పిల్లల్ని చూసుకుంటున్నారని.. అయితే వారికి అందించే ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అంతకముందు రాప్తాడు మండలంలోని 9పాఠశాలల విద్యార్థులకు ఎస్.ఎస్.సి యుటిఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేశారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ద్వారా మొత్తం 377 మంది పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు యుటిఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేశారు. పదవ తరగతి పరీక్షల చక్కటి ప్రణాళిక ముందుకెళ్లాలని... ఉపాధ్యాయులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.

## నీరుకుళ్లలో నీరజకు నీరాజనం పలుకుతున్న గ్రామ ప్రజలు
**నీరజ గెలుపుకోసం నీరుకుళ్లలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటన**





ఆత్మకూర్,/కదిలించే వార్త/ డిసెంబర్ 15 : పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో సోమవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తడక నీరజ శ్రీనివాస్ గౌడ్ గెలుపు కోసం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు నీరజకు నీరాజనం పలుకుతూ మద్దతు ప్రకటించారు. సమావేశంలో చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, నీరుకుళ్ళ గ్రామ అభివృద్ధికి బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తడక నీరజ శ్రీనివాస్ గౌడ్‌కు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పెన్షన్ల పెంపు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రైతు రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన ఈ సంక్షేమ పథకాలను గుర్తించి గ్రామ ప్రజలు బీఆర్ఎస్‌కు మద్దతుగా ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మండ సంజీవ్, పెరుమాండ్ల మహేందర్, పెరుమాండ్ల మల్లికార్జున్, తాటికొండ శోభన్, తాటికొండ సమ్మయ్య, తాటికొండ నారాయణ, మాజీ సర్పంచ్ అర్షం బలరాం తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

## కూటమి ప్రభుత్వంలోనే అన్నదాత సంక్షేమం...
### రైతన్నలకు యూరియా పంపిణీ చేసిన సింగల్ విండో చైర్మన్ బాబయ్య,
### రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్



అనంతపురం,కదిలించే వార్త/ డిసెంబర్ 15 : అన్నదాతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఏపీ ఇరిగేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్, జనసేన పుట్టపర్తి నియోజకవర్గం సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కొత్తచెరువు మండల పరిధిలోని కోదపగానిపల్లి కేసాపురం సింగిల్ విండో చైర్మన్ బాబయ్య ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పత్తి చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు పరిష్కరించాలన్నారు. రైతులతో కలిసి వ్యవసాయం మీద సేంద్రియ వ్యవసాయం మీద చర్చించి వారి సమస్యలు విని అధికారులతో కలిసి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో స్థానిక మండల అధ్యక్షుడు ఏఎంసి చైర్మన్ శివప్రసాద్, జనార్ధన్ నాగేంద్ర సోమశేఖర్ గంగాద్రి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పూల గోవర్ధన్, రైస్ మిల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అఖండ-2 సినిమా చూసిన పరిటాల కుటుంబం
**కుటుంబ సభ్యులతో కలిసి సినిమా వీక్షించిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్**

**సినిమాలో బాలకృష్ణ ఉగ్రరూపం చూపించారు**

**తెలుగు సినిమా చరిత్రలో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుందన్న సునీత, శ్రీరామ్**



రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త/ డిసెంబర్ 15 : అఖండ-2 సినిమాలో బాలకృష్ణ నటన చాలా అద్భుతంగా ఉందని, ఇది సినీ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమవారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి వారు అఖండ-2 సినిమా వీక్షించారు. అనంతపురం నగరంలోని శాంతి థియేటర్లో ఈ సినిమాని చూశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ అభిమానుల అంచనాలకు మించి ఈ సినిమాను దర్శకుడు బోయపాటి తీశారన్నారు. అఖండ-1 కంటే ఇది భారీ విజయం సాధిస్తుందన్నారు. ఇందులో బాలకృష్ణ నట ఉగ్రరూపం ఎలా ఉంటుందో చూపించారన్నారు. సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను కూడా ఈ సినిమాలో చాలా అద్భుతంగా చూపించారన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సినిమా చూడటం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఇలాంటి నటన ఒక బాలకృష్ణకు మాత్రమే సొంతమని సునీత, శ్రీరామ్ అన్నారు.

## డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో
## ఘనంగా పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి




అనంతపురం, వైద్యం, కదిలించే వార్త/ డిసెంబర్ 15 : భాషా సంయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసినటువంటి శ్రీ అమరజీవి పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భంగా జిల్లా వైద్య మరి ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి నాగ శేషు భూషణ్ రెడ్డి, కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు హెచ్ఈఈ వో త్యాగరాజు పీఎంఓ నాగన్న ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరజీవి త్యాగాన్ని తెలుగుజాతి ఎప్పటికీ మరువదు
**పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా అర్బన్ టీడీపీ నాయకులు**

**అర్బన్ టీడీపీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం**

**ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు పెద్ద ఎత్తున పాల్గొన్న టీడీపీ నేతలు**



అనంతపురం,కదిలించే వార్త/ డిసెంబర్ 15 : అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగాన్ని తెలుగుజాతి ఎప్పటికీ మరువదని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో పొట్టిశ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు ర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం గుర్తుంటుందన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన త్యాగం ఎప్పటికీ మనకు కనిపిస్తుందన్నారు. తెలుగు ప్రజలంతా ఒక్కటిగా కలిసి ఉండాలని ఆయన తపించారన్నారు. దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడటానికి పొట్టి శ్రీరాములే కారణమన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధిస్తామని ఆయన నిరూపించారన్నారు. అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతి వనం నిర్మాణానికి కూటమి ప్రభుత్వం 6.8 ఎకరాలు కేటాయించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఆయన కూటమి ప్రభుత్వం నిజమైన నివాళి అర్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు సరిపుటి రమణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, టిడిపి నాయకులు చేపలహరి, వడ్డే భవాని, కృష్ణంరఘు, తాటి మధు, నారాయణస్వామి యాదవ్, అరవేటి శ్రీధర్, కాయగూరల శ్రీధర్, వన్నురప్ప, కేశవ నాయుడు, నాగార్జున, శివ, నూర్ భాష, హరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు చట్టబద్ధ పరిష్కారం
## అందించడమే లక్ష్యంగా కృషి చేయండి
**జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్**

**జిల్లా పోలీసు కార్యాలయం కు 96 పిటీషన్లు**



అనంతపురం, క్రైమ్,కదిలించే వార్త/ డిసెంబర్ 15 : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లోకి వచ్చే ప్రతి పిటీషన్‌ను విచారించి తక్షణమే పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి 96 ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను లోతుగా అర్థం చేసుకుని, అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ మాట్లాడారు. సమన్వయం చేసి చట్టపరంగా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఫిర్యాదుల్లో భార్యాభర్తల మధ్య వివాదాలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు వంటి అంశాలు ప్రధానంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మహిళా డీఎస్పీ శ్రీ ఎస్. మహబూబ్ బాషా, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కై చలో విజయవాడ..

## ఆర్ ఎస్ యు జాతీయ అధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి పిలుపు....




కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 15** : రేవల్యూ షనరి విద్యార్థి సంఘం (ఆర్ ఎస్ యు) ఆధ్వర్యంలో కడప నగరం భగత్ సింగ్ నగర్ లో మూడు రోజులపాటు జరిగిన రాష్ట్ర వర్క్ షాపు కార్యక్రమంలో మూడవరోజు రాష్ట్ర కార్యవర్గ సమావేశం కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆ సంఘం జాతీయ అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థుల ఫీజుల బకాయిలు 7,400 కోట్లు విడుదల చేయకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా తయారవుతుందని, అలాగే ఫీజుబకాయలు విడుదల కపోవడంతో కళాశాల యాజమాన్యం విద్యార్థులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తా ఉందని రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల మంది విద్యార్థులు కళాశాల యాజమాన్యంతో వేదుపులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలను దృష్టిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు చదువుకు దూరం కా కుండా తక్షణమే ఫీజు బకాయిలు విడుదల చేయాలని. ఇప్పటికే ఆర్ ఎస్ యు విద్యార్థి సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈనెల 19వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్ ఎస్ యు నాయకులతో కలిసి విజయవాడ కేంద్రంగా భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘురామిరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు శాంతి, నరేందర్ రెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేడు ఇల్లు ఇళ్ల స్థలాల కోసం..

### చలో కార్పొరేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

### ఆర్ సి పి నగర కార్యదర్శి మక్బుల్ భాషా.



కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 15** : అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని సంవత్సరాలు గడిచిపోతున్న అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వని కారణంగా రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో దరఖాస్తులను నమోదు కార్యక్రమం నిర్వహించటం జరిగిందని సోమవారం భగత్ సింగ్ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి షేక్ మక్బుల్ భాష తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరంలో ఇంటి స్థలాల కోసం 30, 40, సంవత్సరాల నుండి ప్రభుత్వం ఇచ్చే ఇంటి స్థలాలకు నోచుకోవడం లేదని, పేదల నివాస ఉంటున్నటువంటి కాలనీలలో ఒక ఇంట్లో మూడు, నాలుగు కుటుంబాలు కలసి నివసిస్తున్నారని, ఇలాంటి వారికి ప్రభుత్వం ఇంటి స్థలాలను, నివాస గృహాలను మంజూరు చేయాలని అయన కోరారు. గత ప్రభుత్వాలు వారి గొప్పల కోసం, ఎన్ని లక్షల మందికి ఇల్లు ఇచ్చాం అని చెప్పుకోవడానికి సంఖ్య ఉపయోగపడిందే కానీ! క్షేత్రస్థాయిలో అర్హులైన వారందరికీ ఇళ్లను ఇవ్వలేకపోయారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జానెడు స్థలాలలో ప్రజలు నివాసాలు ఉండలేని పరిస్థితుల్లో ఉన్నారని గమనించిన రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ తామే దరఖాస్తులను నమోదు కార్యక్రమం వారం రోజుల పాటు నిర్వహించామని వారందరూ 16వ తేదీన చలో కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చామని ఆయన తెలియజేశారు పేదలందరికీ ఇంటి స్థలాలు వచ్చేంతవరకు వారి పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహిస్తుందని ఆయన తెలియజేశారు. నేడు జరగబోయే చలో కార్పొరేషన్ కార్యక్రమంలో అరులైన పేదలందరూ ఇంటి స్థలాల నివేదిక పత్రాలను తీసుకొని పది గంటలకు కడప కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకోవాలని అని పిలుపునిచ్చారు.

# 21వార్డులోఅనుబంధ విభాగ కమిటీల సమావేశం

## వైకాపా పార్టీ బలోపేతమే చేయడమే మన కర్తవ్యం



పులివెందుల **కదిలించే వార్త/ డిసెంబర్ 15** : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో21 వ వార్డులో అనుబంధ విభాగాల కోర్ కమిటీ సమావేశాన్ని వార్డు కౌన్సిలర్ కోడి రమణ, ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్లు చిన్నప్ప ,రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ఓ రసూల్ వార్డు మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న జగనన్న పాలనలో ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందన్నారు. వైసిపి పట్టణఅనుబంధాల కోర్ కమిటీ సమావేశాలు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్మన్నారు. వైయస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జరగబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పనిచేస్తేనే కూటమి నాయకుల కుట్రలను తిప్పి కొట్టొచ్చు అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను వార్డులోని ప్రజలకు వివరించాలన్నారు. 2.0 జగనన్న పాలనలో కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు, అలాగే పదవులు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సోపాల వీర, కనక, సంపత్, దశరథ రామిరెడ్డి, నాగరాజు, వెంగళ రాయుడు ,రత్నం, కిషోర్ , మాబ్జాన్ , భాష, వినోద్, శ్రీరాములు, రమేష్, బాబు వైసీపీ నాయకులు ,కార్యకర్తలు వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కమిటీలతోనే కూటమి ప్రభుత్వ కుట్రలను తిప్పి కొడదాం

### గ్రామాలలో కోర్ కమిటీ సమావేశం

### మండల అధ్యక్షుడు దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి



సింహాద్రిపురం **కదిలించే వార్త/ డిసెంబర్ 15** : సింహాద్రిపురం మండలం కోవరగుంట పల్లి గ్రామంలో కోర్ కమిటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి సూచనలు మేరకు సోమవారం మండల అధ్యక్షుడు దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన వజ్ర భాస్కర్ రెడ్డి (అబ్బర్వర్లు )సోమల చెన్నకేశవరెడ్డి , లోమల పవన్ కుమార్ రెడ్డి , శివారెడ్డి , బి ఎన్ బ్రహ్మానంద రెడ్డి లు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కోర్ కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కలసికట్టుగా పనిచేస్తే విజయం సాధించవచ్చునని, ముందుగా గ్రామంలోని సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. కమిటీలతోనే కూటమి ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టొచ్చు అన్నారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కూటమి వైఫల్యాన్ని ప్రజలకు వివరించాలన్నారు. జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేస్తే ఫలితం దక్కుతుందన్నారు. 2029లో జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపి ధ్యేయంగా ప్రతి నాయకుడు కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర రెడ్డి , ఆదినారాయణ , గోపాల్ రెడ్డి , మల్లికార్జున రెడ్డి , గంగాధర్ రెడ్డి , సీలర్ ,పండు మాబు ,రహంతుల్లా , ఖాజా ,సోమయ్య , జయకుమార్ రెడ్డి, ఐటీ విభాగం గోవర్ధన్ రెడ్డి , సోషల్ మీడియా విభాగం ముల్లా బిలాల్ , బలపనూర్ ఖాలీల్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సంతకాల సేకరణ ప్రతులను తరలించే వాహనానికి

# జెండా ఊపి ప్రారంభిస్తున్న రవీంద్రనాథరెడ్డి



కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 15** : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 17 ప్రైవేటీ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపే వరకు ఉద్యమం తప్పదని వైసీపీ నాయకులు హెచ్చరించారు. 5వేల కోట్లు విలువల చేసే మెడికల్ కళాశాల, వైద్యశాల,స్థలాన్ని 66 సంవత్సరాల పాటు ఎకరా కేవలం 99 రూపాయలకే బడా సంస్థలకు కట్టబెడతామంటే చూస్తూ ఊరుకోమని పేర్కొన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన సంతకాల ప్రతులతో వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి హెడ్ పోస్ట్ ఆఫీసు వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వరకు వేలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో జైజగన్.. మె డికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథరెడ్డి, మాజీ ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజద్బాషా, నగర మేయర్ పాకా సురేష్, బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీలు పి.రామసుబ్బారెడ్డి,ఎం.వి. రామచంద్రారెడ్డి, డిసి. గోవిందరెడ్డి, వైసీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్ వి.సతీష్ కుమార్ రెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, కమలాపురం ఇన్చార్జి నరేన్ రామాంజులరెడ్డి తదితరులు ర్యాలీ అగ్రభాగాన నడిచారు. వైఎస్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత రోజురోజుకూ పెరుగుతుందన్నారు. 18నెలల పాలనలో అవినీతి అక్రమాలు పెరిగిపోయాయని అన్నారు. ఇచ్చిన హమీలు తుంగలో తొక్కరన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపేంత వరకు ఉద్యమం తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో 2కోట్ల మంది సంతకాలు చేశారంటే కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో తెలుస్తుందన్నారు. అనంతరం వారు సంతకాల సేకరణ ప్రతులు ఉన్న వాహనానికి జెండా ఊపి ప్రారంభించారు.

# గ్రామ కమిటీలే పార్టీకీ పట్టుకొమ్మలు



వేములకదిలించే **వార్త/ డిసెంబర్ 15** : వేముల మండలం వేల్పుల గ్రామపంచాయతీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలు కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి, వేముల మండల కన్వీనర్ నాగేళ్ళ సాంబశివారెడ్డి, మండల పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డి (వేల్పుల రాము) వేల్పుల గ్రామ పంచాయతీ గురించి రాము అన్న ప్రసంగం చాలా అద్భుతంగా ఉంది ...వేల్పుల, బెస్తవారిపల్లె గ్రామాలకు సంబంధించినటువంటి వైఎస్ఆర్సిపి నాయకులు ,కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ గ్రామ కమిటీలే పార్టీకీ పట్టుకొమ్మలని ఈ కమిటీల ద్వారా నియామకమైన పదవుల పట్ల అంకిత భావం కలిగి బాధ్యతగా పని చేయాలన్నారు. దీంతో పాటు ప్రజల్లోకి పార్టీ క్రియాశీలక విధి విధానాలు తదితర అంశాలపై పటిష్టంగా అమలు చేయాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధి, బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని మండల నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేస్తేనే మునుముందు మన పార్టీ గెలుపొందేల కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల మండల వైకాపా నాయకులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగ పరుచుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ రాముడు



పులివెందుల **కదిలించే వార్త/ డిసెంబర్ 15** : పులివెందుల పట్టణ పరిధిలో వివిధ పాఠశాలలలో నిర్వహించు ఆధార్ స్పెషల్ క్యాంపులను విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని పులివెందుల పురపాలక కమిషనర్ రాముడు పేర్కొన్నారు. సోమవారం పత్రికలకు అందించినటువంటి సమాచారం మేరకు భారతదేశంలో ఆధార్ ఒక గుర్తింపు కార్డుగా ఉన్నందున ఆధార్ కార్డుతో ప్రజలు అనేక రకాలు పొందుతున్న నేపథ్యంలో బయోమెట్రిక్ మరియు డాక్యుమెంటేషన్ అప్డేట్ మరింత అవసరమైన నేపథ్యంలో డిసెంబర్ 16 నుండి 24 వరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలన్నారు. 16 17 మరియు 18 తేదీలలో స్వామి వివేకానంద స్కూల్ నందు, 19 మరియు 20 తేదీలలో నాగార్జున హై స్కూల్ నందు, 22, 23 మరియు 24 తేదీలలో నివేదిత స్కూల్ నందు నిర్వహించబడును తెలియజేశారు.

# బాల్య వివాహాలు చేయడం నేరం



వేంపల్లె **కదిలించే వార్త/ డిసెంబర్ 15** : బాల్య వివాహాలను చేయడం చట్ట రీత్యా నేరమని ఐసిడిఎస్ సైకాలజిస్ట్ సునీత పేర్కొన్నారు. సోమవారం స్థానిక బాలికల పాఠశాలలో బాల్య వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మధ్యలో చదువును ఆపి వేయవద్దని కోరారు. తల్లిదండ్రులు బాల్య వివాహాలను చేస్తే అ వివాహాలను ఆంగీకరించకుండా 1098 నెంబర్ కు ఫోన్ చేసి అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాల్య వివాహాలపై ప్రతి విద్యార్థిని అవగాహన పెంచుకోవాలని కోరారు. బాల్య వివాహాలు చేసుకోవడం వలన శారీరక ఇబ్బందులు కూడ ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ డాక్టర్ స్వర్ణలత, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర పిత

## పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి



వేంపల్లె **కదిలించే వార్త/ డిసెంబర్ 15** : తెలుగు భాష మాట్లాడే వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు అమరజీవి, త్యాగశీలి తో పాటు ఆంధ్ర రాష్ట్ర పిత అని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతిని వేంపల్లెలోని కాంగ్రెస్ కార్యాలయంలో చేపట్టారు. అలాగే పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు అసలైన గాంధీయవాది అన్నారు. మద్యపాన నిషేధం కోసం, హరిజనుల ఆలయ ప్రవేశం కోసం, జైళ్ల సంస్కరణల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. ఆయన ఆత్మార్పణ ఫలితంగా దేశంలోనే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది అన్నారు. ఇటువంటి రాష్ట్రంలో పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ జగన్ ప్రభుత్వం జీవో 85 జారీ చేయడం చారిత్రిక తప్పిదం అన్నారు. తెలుగు భాష మృత భాషగా మారడమే కాకుండా తెలుగు జాతి తన అస్తిత్వాన్ని కోల్పోతుందన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మ శోభిస్తుందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఈ జీవోను రద్దు చేయకుండా కొనసాగించడం గర్హనీయం అన్నారు. జీవో 85ను ఉపసంహరించుకొని పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలని కోరారు. సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని చెప్పారు. చెన్నైలోని పొట్టి శ్రీరాములు స్మారక భవనం నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి కూడ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె మండల శాఖ అధ్యక్షులు బీగాల రామకృష్ణ ,కాంగ్రెస్ నాయకులు నర్రెడ్డి అలివేలమ్మ, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ,బండారు వెంకటేశు, అమర్నాథ్ రెడ్డి, ఓబుల్ రెడ్డి ,బద్రీనాథ్ , చిన్నకోట్ల నాగరాజు, బుల్లెట్ రాజా, వినయ్ పాల్గొన్నారు.

# డివిజనల్ స్థాయి మహిళ త్రోబాల్ పోటీల్లో

# ఘనవిజయం సాధించిన సింహాద్రిపురం జట్టు.



సింహాద్రిపురం **కదిలించే వార్త/ డిసెంబర్ 15** : డివిజన్ స్థాయి మహిళ ఉపాధ్యాయుల త్రోబల్ పోటీలు పులివెందుల జేఎన్టీ కళాశాల నందు సోమవారం హెూరాహెూరీగా జరిగాయి. ఈ పోటీల్లో పులివెందుల, లింగాల ,సింహాద్రిపురం తొండూరు ,వేంపల్లి , వేముల, వీయన్ పల్లి, చక్రాయిపేట మండలాల జట్టులు పాల్గొనడం జరిగింది. ఈ పోటీలు చాలా హెూరాహెూరీగా, రసవత్తరంగా ఎంతో ఆసక్తికరంగా జరిగాయి. ఈ పోటీలలో మహిళా ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ పోటీలు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో సింహాద్రిపురం జట్టు మరియు వేంపల్లి జట్టు ఫైనల్స్కి చేరుకున్నాయి . ఫైనల్ లో సింహాద్రిపురం జట్టు విజయం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. విజయం సాధించిన సింహాద్రిపురం టీం కి అభినందనల వర్షం కురిపించారు. రన్నర్లకు మరియు విన్నర్లకు మెమొంటోను అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు వెంకట్రాంరెడ్డి, స్టాలిన్, శారద, ఖాదర్ భాష , ఫిజికల్ డైరెక్టర్లు విక్టర్, ఫ్రాన్సిస్, శ్రీకాంత్, ప్రభాకర్ రెడ్డి, జేసుదాస్, మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## పాండురంగయ్యను అభినందించిన

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్.

### విజయం పాలిటెక్నిక్ కళాశాలకే గర్వకారణం

### పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి





కమలాపురం **కదిలించే వార్త/ డిసెంబర్ 15** : ప్రభుత్వ పాలిటెక్నిక్, కమలాపురం కళాశాలకు చెందిన విద్యార్థి ఎ. పాండురంగయ్య, తృతీయ సంవత్సరం డిప్లొమా (ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ , "సర్టిఫైడ్ ఇంటెలిజెంట్ డేటా సెంటర్ ఆపరేషన్ అండ్ మేనేజ్మెంట్" అనే ఇమర్షన్ ప్రోగ్రామ్ను విజయవంతంగా పూర్తి చేశాడని సోమవారం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి విలేకరుల సమావేశంలో అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం 03 అక్టోబర్ 2025 నుండి 12 డిసెంబర్ 2025 వరకు మూడు నెలల పాటు నిర్వహించబడుతుందన్నారు. భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఆధునిక డేటా సెంటర్ల స్థాపనలో భాగంగా, అలాగే విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న గూగుల్ డేటా సెంటర్ అవసరాలకు అనుగుణంగా, ఈ కార్యక్రమం ఐఐటి మద్రాస్ (చెన్నై) లో నిర్వహించారు. ఇది అత్యంత గర్వకారణమైన విషయం ఏమనగా, మొట్టమొదటిసారిగా ఒక పాలిటెక్నిక్ విద్యార్థికి ఐఐటి చెన్నైలో ఈ విధమైన ఉన్నత స్థాయి కోర్సు చేయడానికి అవకాశం లభించింది. ఎ. పాండురంగయ్య ఈ కోర్సును విజయవంతంగా పూర్తి చేసి, డేటా సెంటర్ల ఆపరేషన్ మరియు నిర్వహణ రంగంలో ప్రాయోగిక మరియు ఆధునిక నైపుణ్యాలు సంపాదించారు. ఈ విజయంతో ఆయనకు భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న డేటా సెంటర్ ఆపరేషన్ మెయింటెనెన్స్ రంగంలో మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయని కళాశాల యాజమాన్యం విశ్వసిస్తోంది. అలాగే ఈ గొప్ప విజయాన్ని సాధించిన ఎ. పాండురంగయ్యను ప్రభుత్వ పాలిటెక్నిక్, కమలాపురం ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మరియు సిబ్బంది హృదయపూర్వకంగా అభినందిస్తూ,ఈ విజయం కళాశాలకే గర్వకారణమని పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ తెలిపారు.

# అభి ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాధ వృత్తురాలికి అంత్యక్రియలు





కమలాపురం **కదిలించే వార్త/ డిసెంబర్ 15** : అభి ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధురాలికి అంత్యక్రియలు నిర్వహించారు. ఎర్రగుంట్ల మండలం,తిప్పలూరు గ్రామంలో ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంలో దుగ్గాయి పల్లెకు చెందిన లక్ష్మమ్మ( 75 ) అనే అనాధ వృద్ధురాలికి మృతి చెందింది.. ఈ విషయాన్ని ఆశ్రమం నిర్వాహకుడు నాగేంద్ర అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కు డాక్టర్ ఎన్.విజయ బాబుకు విషయం తెలుపగా అక్కడికి వెళ్లి సాంప్రదాయ పద్ధతిలో అంతక్రియలు నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయ్ బాబు, నాగేంద్ర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధలను అభాగ్యులను ఆదరించడం అన్నం పెట్టడం మరియు అంత్యక్రియలు చేయటం మహా పుణ్యకార్యం అన్నారు, అలాగే ఎవరు లేకుండా మరణించిన వారికి మేమున్నామంటూ అనాధగా కాకుండా సంప్రదాయపద్ధంగా అంత్యక్రియలు నిర్వహిస్తున్నామని అన్నారు, , ఈ కార్యక్రమంలో ఎద్దుల ఆదిశేషయ్య , కన్నయ్య, ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు కృషి

## కడప ఆర్డీవో జాన్ ఎర్విన్



కమలాపురం **కదిలించే వార్త/ డిసెంబర్ 15** : ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు దిశగా కృషి చేస్తున్నామని కడప ఆర్డీవో జాన్ ఎర్విన్ అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలు వారి సమస్యలపై ఫిర్యాదు చేసి అర్జీలు అందించారు. ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే గ్రీవెన్స్కు ఉద్దేశంతో మండలానికి వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని సాధ్యమైనంతవరకు పరిష్కారం చూపుతున్నాము . ఆ మేరకు ఇక్కడ అన్ని శాఖల అధికారులు ఉన్నారు. ఇది మంచి కార్యక్రమమని ఇక్కడ రీసర్వే వల్ల జరిగిన తప్పిదాలతో జరుగుతున్న ఇబ్బందులు మరియు రెవెన్యూ సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు అందాయని, ఆ మేరకు వాటి పరిష్కారమార్గానికి కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా రెవెన్యూ మరియు ఇతర శాఖలు ప్రజా సేవలో ఉన్నాయని తెలియజేయడమే మా ఉద్దేశమన్నారు. అలాగే దేవదాయ భూములు, ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత మాపై ఉందని పేర్కొన్నారు. తహసీల్దార్ శివరామిరెడ్డి, ఎంపీడీవో కిజియా, ఉప తహసీల్దార్ జ్యోతి, వెలుగు ఏపీఎం గంగాధర్, ఉపాధి ఏపీవో పార్ధసారధి, ఐసీడీఎస్ సీడీపీవో శ్రీలత, విద్యుత్తు ఏఈ చాంద్బాషా తదితరులు పాల్గొన్నారు.



## భాషా ప్రయుక్త రాష్ట్రాలకు ఆద్యులు

# అమరజీవి పొట్టి శ్రీరాములు

## జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



తిరుపతి కలెక్టరేట్ **కదిలించే వార్త/ డిసెంబర్ 15** : అమరజీవి పొట్టి శ్రీరాములు భాషా ప్రయుక్త రాష్ట్రాలకు ఆద్యులని, వారి సేవలు చిరస్మరణీయమని,భావితరాలకు ఆదర్శనీయం అని జిల్లా కలెక్టర్ డా. ఎస్ .వెంకటేశ్వర్ పేర్కొన్నారు సోమవారం ఉదయం తిరుపతి కలెక్టరేట్ లోని సమావేశం మందిరం నందు ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారిని స్మరించుకుంటూ, నేటి రోజును ఆత్మార్పణ దినంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో అమర జీవి పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తో కలసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అమరజీవి పొట్టి శ్రీరాములు తమిళనాడు రాష్ట్రం మద్రాసు లో జన్మించారని, స్వాతంత్ర ఉద్యమాలలో ఆయన చురుగ్గా పాల్గొన్నారన్నారు1952 సం.లో ఆయన సుమారు 58 రోజులు అకుంఠిత దీక్షతో ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులైనరన్నారు.ఆ తర్వాతనే అప్పటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రకటించారన్నారు. 1953 అక్టోబర్ 1 న తెలుగు మాట్లాడే ప్రజల కోసం కర్నూలు రాజధానితో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. అంతటి గొప్ప వ్యక్తి గురించి అందరూ తెలుసుకోవడమే కాకుండా భావితరాలకు కూడా తెలియజేయడం ఎంతో అవసరమన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పి డి శోభన్ బాబు, ల్యాండ్ అండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, కలెక్టరేట్ ఏ. ఓ రమేష్, సంబంధిత శాఖ అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పిజిఆర్ఎస్ అర్జీదారుల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్





పుట్టపర్తి, **కదిలించే వార్త డిసెంబర్ 15:** పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందిన ప్రజా సమస్యలను నిర్లక్ష్యం వహించకుండా నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జేసి ఎం.మౌర్య భరద్వాజ్, ఆర్డీఓ సువర్ణ, డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఎస్డిసి రామసుబ్బయ్య హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..**

(1) నల్లమాడ మండలం దొన్నికోట గ్రామానికి చెందిన బి తిప్పన్న.. తమ భూమిని ఇతరుల పేరుపై పాస్ పుస్తకం చేసుకున్నారని, పరిశీలించి విచారణ చేసి న్యాయం చేయాలని అర్జీ సమర్పించారు. (2) కనగానిపల్లి మండలం చంద్ర చర్ల గ్రామానికి చెందిన జి ఓబులమ్మ, జి నరసమ్మలు... తమ పేరుతో మంజూరైన ప్రభుత్వ ఇంటికి తెలియకుండానే బిల్లులు చేసుకొని తిన్నారని, విచారణ చేసి న్యాయం చేయవలసిందిగా అర్జీ సమర్పించారు. ఈ రోజు కార్యక్రమంలో మొత్తం 336 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.

## జిల్లాలోని కేజీబీవీ బాలికలు క్రీడలలో జాతీయ స్థాయికి ఎంపిక కావడం గర్వకారణం

### జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్



పుట్టపర్తి, **కదిలించే వార్త డిసెంబర్ 15:** శ్రీ సత్య జిల్లాలోని పరిగి, తాడిమర్రి, చెన్నేకొత్తపల్లి మండలాల లోని కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు వివిధ క్రీడలలో జాతీయ స్థాయికి ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సదరు విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని చాంబర్లో... జిల్లా నుంచి హ్యాండ్ బాల్, బేస్బాల్, కబడ్డీ, రగ్బీ, తదితర క్రీడలలో అండర్ 14 నుండి 19 వరకు జాతీయస్థాయికి ఎంపిక అయిన పరిగి, తాడిమర్రి, చెన్నై కొత్తపల్లి మండలాల కేజీబీవీ విద్యార్థినిలు వారి కళాశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులతో కలిసి సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి దేవరాజు తో కలిసి కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రోత్సహిస్తుందని చెప్పారు. కేజీబీవీ పాఠశాలలు బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడలలోను సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలలలోని బాలికలు జాతీయస్థాయికి ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఒక్క పరిగి మండల కస్తూరిబా గాంధీ పాఠశాల నుండి హ్యాండ్ బాల్ విభాగంలో నలుగురు జాతీయ స్థాయిలో ఎంపిక కావడం పై హర్షం వ్యక్తం చేశారు. ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ విద్యార్థినిలు కఠిన సాధన తో పాటు ఉపాధ్యాయులు క్రీడా శిక్షకుల ఆధ్వర్యంలో అంకితభావంతో క్రీడలలో రాణించి జాతీయస్థాయికి ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. ఇందుకు కృషిచేసిన విద్యార్థినులు, ప్రిన్సిపల్ మరియు క్రీడా ఉపాధ్యాయులను కూడా కలెక్టర్ అభినందించారు. ఎంపిక అయిన విద్యార్థినిలు జాతీయస్థాయిలో కూడా రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అలాగే ఈ విద్యార్థినులను ఆదర్శంగా తీసుకొని ఇతర విద్యార్థులు కూడా వారికి ఆసక్తిగల క్రీడలలో రాణించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ కళాశాల ప్రిన్సిపాల్, క్రీడా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24వ తేదీన జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త డిసెంబర్ 15:** ఈనెల 24వ తేదీన జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఉన్న సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహణపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ, సత్వర పరిష్కారం అను విషయమై అన్ని పాఠశాలల్లో మరియు జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు తెలుగు మరియు ఇంగ్లీష్ భాషలలో కాంపిటీషన్స్ నిర్వహించి జిల్లా హెడ్ క్వార్టర్ లో ఒక పాఠశాలను లేదా జూనియర్ కళాశాలను ఎంచుకొని అక్కడ అన్ని సంబంధిత శాఖల అధికారులు, కన్స్యూమర్ వాలంటరీ ఆర్గనైజేషన్స్ తో జాతీయ వినియోగదారుల దినోత్సవంను నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ పోటీలను తెలుగు మరియు ఇంగ్లీష్ భాషలలో ఎస్సే రైటింగ్, ఇతర పోటీలను నిర్వహించి మొదటి బహుమతిగా 5000 రూపాయలు, రెండవ బహుమతిగా 3000 రూపాయలు, మూడో బహుమతిగా 2000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో రెండు భాషలలో వ్యాసరచన, వకృత్వ పోటీలో మొదటి బహుమతి పొందిన విద్యార్థులను మరియు కాలేజీ విద్యార్థులను విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుంది. అన్ని సంబంధిత శాఖల అధికారులు 18వ తేదీ నుంచి 24వ తేదీ వరకు వీక్ లాంగ్ సెలబ్రేషన్స్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, డిటిసి వీర్రాజు, విద్య, కమర్షియల్ టాక్స్ అధికారులు, ఆయా శాఖల అధికారులు, కన్స్యూమర్స్ ఆర్గనైజేషన్స్ పాల్గొన్నారు.

## దక్షిణాఫ్రికాతో రెండో టీ-20, టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా..

టీమిండియా మరో సమరానికి సిద్ధమవుతోంది. ధర్మశాల వేదికగా దక్షిణాఫ్రికాతో మూడో టీ-20 ఆడడానికి రెడీ అవుతోంది. ఇప్పటికే జరిగిన రెండు మ్యాచ్ల్లోనూ ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచి 1-1తో సమంగా ఉన్నాయి. కటక్ మ్యాచ్లో టీమిండియా, ముల్లాన్పూర్లో దక్షిణాఫ్రికా విజయం సాధించి సమఉజ్జీలుగా ఉన్నాయి. టీమిండియా మరో సమరానికి సిద్ధమవుతోంది. ధర్మశాల వేదికగా దక్షిణాఫ్రికాతో మూడో టీ-20 ఆడడానికి రెడీ అవుతోంది. ఇప్పటికే జరిగిన రెండు మ్యాచ్ల్లోనూ ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచి 1-1తో సమంగా ఉన్నాయి. కటక్ మ్యాచ్లో టీమిండియా, ముల్లాన్పూర్లో దక్షిణాఫ్రికా విజయం సాధించి సమఉజ్జీలుగా ఉన్నాయి. ధర్మశాలలో గెలిచి సిరీస్లో ముందడుగు వేయాలని ఇరు జట్లు కృత నిశ్చయంతో ఉన్నాయి టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో దక్షిణాఫ్రికా జట్టు బ్యాటింగ్కు రెడీ అవుతోంది. అక్షర్ పటేల్, బుమ్రా ఈ మ్యాచ్ ఆడడం లేదని సూర్యకుమార్ ప్రకటించాడు. వారిద్దరి స్థానంలో హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్ తుది జట్టులో చోటు దక్కించుకున్నారు. మరి, ఈ మ్యాచ్లో విజయం ఎవరిని వరిస్తుందో చూడాలి భారత్: అభిషేక్ శర్మ, శుభ్మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబె, జితేష్ శర్మ, హర్షిత్ రాణా, అర్ష్దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి.దక్షిణాఫ్రికా: హెన్రిక్స్, క్వింటన్ డికాక్, ఐడెన్ మార్క్రమ్, బ్రెవిస్, ట్రిస్టన్ స్టబ్స్, డొనావన్ ఫెరీరా, మార్కో యన్సెన్, కార్బిన్ బాష్, అన్రిచ్ నోకియా, లుంగి ఎంగిడి, బార్ట్మన్

# కదం తొక్కిన అనంత

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనంతలో భారీ బైక్ ర్యాలీ**

**కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించిన వైసీపీ శ్రేణులు**

**వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి బుక్కరాయసముద్రం వరకు ర్యాలీ**

**కేంద్ర కార్యాలయానికి 4,55,840 సంతకాల ప్రతుల ప్రత్యేక వాహనం తరలింపు**





అనంతపురం,**కదిలించే వార్త/ డిసెంబర్ 15 :** ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు ధారాదత్తం చేస్తున్న చంద్రబాబు సర్కారుకు వ్యతిరేకంగా 'అనంత' కదంతొక్కింది. వేలాది బైక్లతో నగరంలో ర్యాలీ నిర్వహించి కూటమి ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేసింది. వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి




ఆధ్వర్యంలో నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ.. ఫ్లై ఓవర్, టవర్క్లాక్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీదుగా బుక్కరాయసముద్రం వరకు కొనసాగింది. వైఎస్ఆర్సీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్రెడ్డి, ఎమ్మెల్సీలు వై.శివరామిరెడ్డి, మంగమ్మ, జెడ్పీ చైర్పర్సన్ గిరిజమ్మ, నియోజకవర్గాల సమన్వయకర్తలు సాకే శైలజనాథ్, తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, గుంతకల్లు సమన్వయకర్త వై.వెంకట్రామిరెడ్డి తనయ నైరుతిరెడ్డి, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రహదారి పొడవునా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ హోరెత్తించారు. నగరమంతా వైసీపీ జెండాలు రెపరెపలాడాయి. పాతూరులో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. ఆ తర్వాత బుక్కరాయసముద్రం చేరుకున్నాక డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆ తర్వాత అనంతపురం జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన 4,55,840 సంతకాల ప్రతులు ఉంచిన ప్రత్యేక వాహనాన్ని జెండా ఊపి తాడేపల్లిలోకి పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల



ప్రజా ఉద్యమానికి విశేష స్పందన వచ్చిందన్నారు. ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకతను చూసైనా చంద్రబాబు తన నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. పేదలకు నాణ్యమైన వైద్య విద్య అందించాలన్న లక్ష్యంతో జిల్లాకో ప్రభుత్వ మెడికల్ కాలేజీని వైఎస్ జగన్మోహన్రెడ్డి ఏర్పాటు చేస్తే చంద్రబాబు వాటిని ప్రైవేట్పరం చేస్తూ తన బినామీలకు కట్టబెడుతున్నాడని మండిపడ్డారు. 2019 నాటికి రాష్ట్రంలో 11 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవని గుర్తు చేశారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి సీఎం అయ్యాక 26 జిల్లాలను ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉండాలన్న లక్ష్యంతో 17 మెడికల్ కళాశాలల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. వైసీపీ హయాంలోనే 7 కాలేజీలు పూర్తి చేశామని, మిగిలిన కళాశాలల నిర్మాణాలు సైతం 30 శాతం నుంచి 70 శాతం వరకు పూర్తయ్యాయని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను తన బినామీలకు కట్టబెడుతున్నాడని అన్నారు. కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# నిద్రలేవగానే ఈ పనులు చేస్తున్నారా?

# ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయంటున్న నిపుణులు!

**- కఠినమైన వ్యాయామం నుంచి.. బ్రేక్?ఫాస్ట్ తినకపోవడం దాకా - ఈ అలవాట్లు వెంటనే మానుకోవాలని సూచన**



ఇప్పుడు అంతా బిజీబిజీ. కొంతమంది ఉదయం లేవగానే కాఫీ, టీ మాత్రమే తాగేసి సమయం లేదంటూ బ్రేక్ఫాస్ట్ తినకుండానే ఆఫీసుకి వెళ్తుంటారు. ఇలాంటి మరికొన్ని పనులు కూడా చేస్తూ ఉంటారు. ఇలా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందంటున్నారు నిపుణులు. మరి, ఉదయం చేసే చిన్న చిన్న పొరపాట్లేంటో ఇప్పుడు తెలుసుకుందాం! కుడిపక్కకు తిరిగి : కొందరు ఉదయం నిద్ర లేచేటప్పుడు వెల్లకిలా పడుకొని అదే పొజిషన్లో గబుక్కున లేచి కూర్చుంటారు. కానీ అలా లేవడం వల్ల బిగుసుకుపోయిన కండరాల్లో నొప్పి వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, ఉదయం లేచేటప్పుడు కుడిపక్కకు తిరిగి నెమ్మదిగా లేవడం మంచిదంటున్నారు. ఆపై కాస్త అటూ ఇటూ కదలడం వల్ల రాత్రంతా నిశ్చలంగా ఉన్న శరీర భాగాలకు రక్తప్రసరణ మెరుగవుతుందని పేర్కొంటున్నారు. ఇదే రోజంతా మనల్ని ఉత్సాహంగా ఉంచుతుందని తెలియజేస్తున్నారు. కంగారు వద్దు : కొందరు ఉదయం త్వరగానే నిద్ర లేచినా ఆఫీసు టైం వరకు ఏదో ఒక పని చేస్తూ ఆఖరి క్షణాల్లో కంగారుగా రెడీ అవుతుంటారు. ఫలితంగా, మానసిక ఒత్తిడికి గురవుతుంటారని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, అలా జరగకుండా.. ఆ రోజుకు కావాల్సిన కాయగూరలు తరుక్కోవడం, ఆఫీసుకి వేసుకునే డ్రస్ తీసి పెట్టుకోవడం వంటి పనుల్ని ముందురోజు రాత్రే సిద్ధం చేసుకోవాలని సూచిస్తున్నారు. ఫలితంగా, మరుసటి రోజు ఉదయం ఎలాంటి టెన్షనూ లేకుండా ప్రశాంతంగా నిద్ర లేవడానికి, పనులు ముగించుకోవడానికి ఆస్కారం ఉంటుందని సలహా ఇస్తున్నారు.కర్రీ పార్శిల్ తెచ్చుకుంటున్నారా? - అయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోవాల్సిందే! బ్రేక్ఫాస్ట్ మానొద్దు! : ఆఫీస్కు టైం అవుతోందని బ్రేక్ఫాస్ట్ తినడం కూడా మానేయడం వల్ల దీర్ఘకాలంలో రోగనిరోధక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపడంతోపాటు.. ఒబెసిటీ, డయాబెటిస్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందంటున్నారు. ఉదయం లేచిన దగ్గర నుంచి సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే బ్రేక్ఫాస్ట్కూ సమయం సరిపోతుందని సూచిస్తున్నారు. అల్పాహారం దాటవేయడం వల్ల నడుము చుట్టుకొలత, బాడీ మాస్ ఇండెక్స్ రెండింటిపైనా ప్రభావం చూపుతుందని ఓ అధ్యయనంలో పేర్కొంది. చాలామంది ఉదయం లేవగానే మొబైల్ చెక్ చేసుకోవడం, కాల్స్ మాట్లాడడం, చాటింగ్ చేయడం లాంటివి చేస్తుంటారు. ఈ క్రమంలో ప్రతికూల సమాచారం కంట పడితే మూడ్ మొత్తం అప్సెట్ అవుతుందంటున్నారు నిపుణులు. ఇది కూడా ఆరోగ్యానికి మంచిది కాదని చెబుతున్నారు. కాబట్టి అత్యవసర కాల్స్, మెసేజెస్ చేసే పనులుంటే తప్ప, ఉదయం లేవగానే మొబైల్స్ జోలికి వెళ్లకపోవడం మంచిదని పేర్కొంటున్నారు. దీనికి బదులుగా ఉదయం లేవగానే కాసేపు పుస్తకం చదవడం అలవాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. దీనివల్ల మనకు తెలియని ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవచ్చని వివరిస్తున్నారు. ప్రతికూల విషయాలతో రోజును ప్రారంభించడం వల్ల మానసిక స్థితి, సృజనాత్మకత, ఉత్పాదకత, ఆత్మవిశ్వాసం తగ్గుతాయని అధ్యయనం పేర్కొంది. ఉదయాన్నే చేసే వ్యాయామం రోజంతటికీ కావాల్సిన శక్తిని, ఉత్సాహాన్ని అందిస్తుంది. అయితే ఇక్కడ ఒక విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలంటున్నారు నిపుణులు. ఉదయం లేవగానే కొంతమంది అధిక బరువులెత్తడం, ఇతర కఠినమైన వ్యాయామాలు చేయడం వంటివి చేస్తుంటారని, ఇవి కండరాల ఆరోగ్యానికి అంత మంచివి కావని చెబుతున్నారు. ఎందుకంటే రాత్రి నిద్రపోయే సమయంలో శరీరంలో పెద్దగా కదలికలు లేకపోవడంతో ఉదయం లేచే సమయానికి కండరాలు, ఎముకలు బిగుసుకుపోతాయని పేర్కొంటున్నారు. కాబట్టి, వీటిని వెంటవెంటనే కదిలించడం, ఒకేసారి ఎక్కువ బరువులెత్తడం, కఠినమైన వ్యాయామాలు చేయడం కాకుండా.. నెమ్మదిగా కదిలించే ప్రయత్నం చేయాలని తెలియజేస్తున్నారు. ఇందుకోసం వ్యాయామానికి ముందు కాసేపు వార్మప్ చేయడం, యోగా, ధ్యానం వంటివి చేయడం మంచిదంటున్నారు. దీంతో కండరాలు రిలాక్సయ్యే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నారు. ఆపై అసలైన వ్యాయామ రొటీన్ని పాటించొచ్చని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## మండల స్థాయిలో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు

# తహసీల్దార్ కార్యాలయంలో తప్పకుండా హాజరు కావాలి

**వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త డిసెంబర్ 15:** మండల స్థాయిలో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తహసీల్దార్ కార్యాలయంలో తప్పకుండా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి భవనం నుంచి ఏపీ స్వాన్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ఉపాధి హామీ పథకం, ఎపిఎంఐపి, హౌసింగ్, 10వ తరగతి పరీక్షలు, సానుకూల ప్రజా అవగాహన, అన్నాక్యాంటీన్లు, పారిశుద్ధ్యం, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, ఎస్డీసీలు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతున్నాయని ప్రజలకు తెలియజేయాలని, అందరూ డివిజనల్ అధికారులు ఆర్డీవో కార్యాలయంలో, మండల అధికారులు తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం పీజిఆర్ఎస్ కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరు కావాలన్నారు. ఎవరైతే అధికారులు రాలేదో వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సోమవారం ఆర్డీవో కార్యాలయంలో పిజిఆర్ఎస్ జరుగుతాయని ప్రజలందరికీ తెలపాలని, దీనిపై గ్రామాల్లో టాంటాం వేయించాలన్నారు. పిజిఆర్ఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఆర్ఓఆర్ కేసులు వస్తున్నాయని, సంబంధిత అర్జీదారులకు నోటీసులు జారీ చేయాలని, ప్రతిరోజు సమయం కేటాయించి అన్ని ఆర్ఓఆర్ కేసులను పరిష్కరించాలన్నారు. ఆర్ఓఆర్ కేసులను ఆర్డీఓల స్థాయిలోనే పరిష్కరించాలని, కేసులు పెండింగ్ ఉన్నాయని కలెక్టరేట్ కి రాకూడదన్నారు. ఇందుకు సంబంధించి పరిశీలించేందుకు జాయింట్ కలెక్టర్ ఆర్డీవో కార్యాలయాలకు రావడం జరుగుతుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి కూలీల మొబిలైజేషన్ చాలా ముఖ్యమని, ఇందుకు సంబంధించిన లక్ష్యం పూర్తి చేయాలన్నారు. కూలీలు ఉపాధి పనులకు వచ్చేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఇందులో నిర్లక్ష్యం ఉండరాదని ఆదేశించారు. యావరేజ్ వేజ్ కు సంబంధించి జిల్లా యావరేజ్ 282 రూపాయలు ఉందని, ఉరవకొండ, రాయదుర్గం మండలాల్లో 273 రూపాయలు, నార్పల, సింగనమల మండలాల్లో 274 రూపాయలు, బ్రహ్మసముద్రం, యాడికి మండలాల్లో 276 ఉందని, యావరేజ్ వేజ్ మరింత పెంచాలన్నారు. వందరోజుల హౌస్ హోల్డ్ మ్యాన్ డేస్ పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. 90 డేస్ హౌసింగ్ కి సంబంధించి ప్రతివారం 300 మ్యాన్ డేస్ పూర్తి చేసేలా చూడాలన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్లో బండ్ ప్లాంటేషన్, ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ కోసం ప్రతిపాదనలు పంపించాలని, పల్లెవనాలు 31 గాను 14 పూర్తి చేయడం జరిగిందని, మిగిలినవి చేపట్టాలన్నారు. పశువుల షెడ్లకు సంబంధించి 900 లక్ష్యానికిగాను ఇంకా 249 గ్రౌండ్ చేయాల్సి ఉందని, పూర్తిస్థాయిలో 100 శాతం గ్రౌండ్ జరగాలన్నారు. ఫారంఫండ్లకు సంబంధించి 756 మంజూరులు తీసుకోగా, ప్రతి గ్రామ పంచాయతీలో కూడా ప్రతివారం ఒకటి చొప్పున గ్రౌండ్ చేసి వివరాలు యాప్ లో అప్డేట్ చేయాలన్నారు. వ్యక్తిగత సోక్ పిట్లు, కాంపోస్ట్ పిట్లు వేగంగా చేపట్టాలని, పీఎం కృషి సంచాయ్ యోజన కింద మంజూరులు త్వరితగతిన తీసుకోవాలన్నారు. హౌసింగ్ కార్యక్రమం కింద ఆర్ఎల్, ఆర్సి స్థాయిలో నిర్మాణంలో ఉన్న ఇళ్ల పూర్తి పై దృష్టి పెట్టి పనిచేయాలని సూచించారు. పంచాయతీరాజ్ పరిధిలో విలేజ్ హెల్త్ క్లినిక్స్ ను పూర్తిస్థాయిలో వారం రోజుల్లోపు గ్రౌండింగ్ పూర్తి చేయాలని, అనంతరం ఫోటోలు పంపించాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వారి సచివాలయ పరిధిలో ఏ ఇంజనీరింగ్ పని జరిగినా వారు ఖచ్చితంగా మానిటర్ చేయాలన్నారు. డిసెంబర్ 17వ తేదీ నుంచి జనవరి 15వ తేదీ వరకు హర్ ఘర్ జల్ నినాదంతో జల్ అర్పన్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమాలను నిర్వహించాలని, పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో డిసెంబర్ ఆరవ తేదీ నుంచి స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో వందరోజుల యాక్షన్ ప్రణాళిక రూపొందించడం జరిగిందని, ఇందులో ఉదయం అదనంగా 1గంట రెమిడీయల్ క్లాసెస్, సాయంత్రం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ ఇందుకు సంబంధించి మండల స్థాయిలో ప్రతి పాఠశాలకు అడాప్షన్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఆయా పాఠశాలలకు నియమించిన అడాప్షన్ అధికారి వచ్చే మూడు నెలలకు వారికి కేటాయించిన పాఠశాలలను వారానికి ఒకసారి తనిఖీ చేయాలని, పాఠశాలలో ప్రిన్సిపాల్ తో మాట్లాడాలని, అక్కడ నెలకొన్న చిన్న చిన్న సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థుల అకాడమిక్స్ పై మానిటర్ చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత ఉండేలా చూడాలని, పదవ తరగతి పరీక్షల్లో అందరూ పాస్ అవ్వాలని, ఈ విషయమై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మలోల, కేఆర్సిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, పిఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, సిపిఓ అశోక్ కుమార్, హౌసింగ్ పిడి శైలజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డ్వామా పిడి సలీమ్ భాష, జడ్పి సిఈఓ శివ శంకర్, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డెకాయిట్ కోసం భలే ప్లాన్

టాలీవుడ్ టాలెంటెడ్ హీరో అడివి శేష్, స్టార్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ కలిసి నటిస్తున్న సినిమా డెకాయిట్. స్పై థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఆడియన్స్ లో మంచి అంచనాలున్నాయి. షానిల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ఉగాది, ఈద్ కానుకగా 2026 మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానున్నట్టు ఇప్పటికే మేకర్స్ వెల్లడించారు. డిసెంబర్ 18న డెకాయిట్ ట్రైలర్ వాస్తవానికి ఈ సినిమా డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా రిలీజవాల్సింది కానీ కొన్ని కారణాల వల్ల సినిమాను వచ్చే ఏడాది మార్చి 19కి వాయిదా వేశారు. ఇదిలా ఉంటే తాజాగా మేకర్స్ ఈ సినిమాకు సంబంధించిన ఓ ముఖ్యమైన అప్డేట్ ను సోషల్ మీడియా ద్వారా అందించారు. డెకాయిట్ టీజర్ అప్డేట్ ను వెల్లడిస్తూ మేకర్స్ ఆడియన్స్ కు ఓ గుడ్‌న్యూస్ ను షేర్ చేశారు. వాలెంటైన్స్ డేకి మాస్ కా దాస్ గిఫ్ట్.. ఫంకీ రైడ్ రెడీ! ముంబైలో గ్రాండ్ ఈవెంట్ డెకాయిట్ టీజర్ ను డిసెంబర్ 18, 202న రిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ వెల్లడించారు. అంతేకాదు, ఈ టీజర్ లాంచ్ ఈవెంట్ ను రెండు భాషల్లో, రెండు సిటీల్లో, రెండు టీజర్లను రిలీజ్ చేయనున్నట్టు కూడా తెలిపారు. అందులో భాగంగానే డిసెంబర్ 18వ తేదీ ఉదయం 11 గంటలకు ముంబైలోని గెయిటీ గెలాక్సీలో రిలీజ్ చేయనుండగా, డిసెంబర్ 18 సాయంత్రం 6.30 గంటలకు హైదరాబాద్ లోని ఏఏఏ సినిమాస్ లో మీడియాతో మీట్ అండ్ గ్రీట్ తో పాటూ టీజర్ లాంచ్ ఈవెంట్ ను ఏర్పాటు చేశారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న సినిమా కావడంతో మేకర్స్ దాన్ని దృష్టిలో పెట్టుకునే టీజర్ లాంచ్ నుంచే ప్రమోషన్స్ ను ప్లాన్ చేశారని, అందులో భాగంగానే టీజర్ ను రెండు ప్రధాన నగరాల్లో చేస్తున్నారని వారి ప్లాన్ ను చూస్తుంటే అర్థమవుతుంది. కాగా ఈ సినిమాను సునీల్ నారంగ్, సుప్రియ యార్లగడ్డ సంయుక్తంగా నిర్మిస్తుండగా ఈ సినిమాలో బాలీవుడ్ డైరెక్టర్ అనురాగ్ కశ్యప్, ప్రకాష్ రాజ్, అతుల్ కులకర్ణి, జైన్ మేరీ ఖాన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో యాక్షన్, సస్పెన్స్ తో పాటూ స్ట్రాంగ్ ఎమోషన్స్ కూడా ఉంటాయని చిత్ర యూనిట్ చెప్తోంది.





స్టైలిష్ ఫోజులతో ఆకట్టుకుంటున్న నభా నటేష్!

సోషల్ మీడియా వాడకం పెరిగిపోయిన తర్వాత చాలామంది సెలబ్రిటీలు ముఖ్యంగా వర్కౌట్స్ చేస్తూ కూడా ఆ ఫోటోలను అభిమానులతో పంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే కొంతమంది జిమ్లో వర్కౌట్స్ చేయడమే కాకుండా అక్కడ స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిచ్చి అభిమానులను అలరిస్తున్నారు. అందులో భాగంగానే ప్రముఖ హీరోయిన్గా పేరు సొంతం చేసుకున్న నభా నటేష్ కూడా జిమ్ నుండీ కొన్ని ఫోటోలను పంచుకుంది. అందులో స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిచ్చి అందరిని ఆశ్చర్యపరిచింది. ప్రస్తుతం నభా నటేష్ కి సంబంధించిన ఫోటోలు వైరల్ గా మారుతున్నాయి. వాళ్లకంటే మనవాళ్లే బెటర్! ఇదేం షాక్ భాయ్? 1995 డిసెంబర్ 11న కర్ణాటక రాష్ట్రం చిక్ మంగళూరు జిల్లా శృంగేరి లో జన్మించిన ఈమె మంగళూరులో ఇన్ఫర్మేషన్ సైన్స్ లో అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ పూర్తి చేసింది. చదువుకుంటుండగానే మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టిన ఈమె ఫెమినా మిస్ ఇండియా బెంగళూరు 2013లో టాప్ టెన్ లో ఒకరిగా కనిపించింది. ఆ తర్వాత సినిమాల్లోకి అడుగు పెట్టిన ఈమె.. తొలిసారి 2015లో శివ రాజ్ కుమార్ తో కలిసి కన్నడ మూవీ వజ్రకాయలో నటించింది. ఈ చిత్రం ద్వారానే సినీ ఇండస్ట్రీకి పరిచయమైంది నభా నటేష్. ఈ సినిమా సూపర్ హిట్ విజయాన్ని అందుకోవడంతో అమ్మడికి మంచి గుర్తింపు లభించింది. లైంగిక దాడి కేసులో నటికి ఊరట.. బాధితురాలికి అండగా నిందితుడి భార్య 2018లో తెలుగులో తొలిసారి నన్ను దోచుకుందువటే అనే సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయింది. అదుగో, ఇస్మార్ట్ శంకర్, డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్ వంటి చిత్రాలలో నటించి ప్రేక్షకులను అలరించింది. ఇకపోతే గత కొంతకాలం క్రితం యాక్సిడెంట్ బారిన పడ్డ ఈమె దాని నుండి రికవరీ అవ్వడానికి దాదాపు ఏడాదికి పైగానే సమయాన్ని తీసుకుంది. ఇప్పుడు వరుసగా హిస్టారికల్ చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ బిజీగా మారింది నభా నటేష్. ఫుల్ స్వింగ్ లో మల్టీస్టారర్ ట్రెండ్.. లైన్ లో పలు క్రేజీ సినిమాలు ప్రస్తుతం నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభు అనే సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. ఇటీవల ఈమె పుట్టినరోజు సందర్భంగా ఈమె ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా మేకర్స్ రిలీజ్ చేశారు. సుందరవల్లి పాత్రలో నటిస్తున్నట్లు ఈమె పాత్రను రివీల్ చేశారు. ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ సినిమా పలు కారణాలవల్ల వాయిదా పడుతూ వస్తోంది. హిస్టారికల్ బ్యాక్ గ్రౌండ్ లో వస్తున్న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కాబోతోంది. ఈ చిత్రాన్ని ఠాగూర్ మధు సమర్పణలో భువన్ శ్రీకర్ నిర్మిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. %కూశ్రీంశీ =ముꠀ% - వారణాసి.. విక్రమార్కుడు తర్వాత ఇప్పుడేనా.. ఈ చిత్రంతోపాటు విరాట్ కర్ణ హీరోగా నటిస్తున్న నాగబంధం అనే చిత్రంలో కూడా హీరోయిన్గా నటిస్తోంది. ఒకవైపు గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా మరొకవైపు ఇలా హిస్టారికల్ పాత్రలలో కూడా నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. దీనికి తోడు ఒక వైపు సినిమాలలో బిజీగా ఉంటూనే మరొకవైపు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు డిఫరెంట్ ఫోటోషూట్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది నభా నటేష్.

# వాలెంటైన్స్ డేకి మాస్ కా దాస్ గిఫ్ట్.. ఫంకీ రైడ్ రెడీ!




మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ఫ్యాన్స్ కు ఒక సాలిడ్ సర్ప్రైజ్ దొరికింది. అనుదీప్ కెవి డైరెక్షన్ లో వస్తున్న 'ఫంకీ' సినిమా రిలీజ్ డేట్ ను మారుస్తూ మేకర్స్ ఒక క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ముందుగా ఈ సినిమాను 2026 ఏప్రిల్ లో రిలీజ్ చేయాలని అనుకున్నారు. కానీ సినిమా షూటింగ్, అవుట్ పుట్ అనుకున్న దానికంటే బాగా రావడంతో ఫిబ్రవరి 13నే థియేటర్లలోకి తీసుకురావాలని ఫిక్స్ అయ్యారు. ప్రేమికుల రోజు సందర్భంగా వాలెంటైన్స్ వీకెండ్ లో ఈ సినిమా రావడం కచ్చితంగా ప్లస్ అవుతుంది. డెకాయిట్ కోసం భలే ప్లాన్ 'జాతి రత్నాలు' సినిమాతో అందరినీ పొట్టచెక్కలయ్యేలా నవ్వించిన డైరెక్టర్ అనుదీప్, ఇప్పుడు విశ్వక్ సేన్ తో సినిమా చేయడం ఓ వర్గం ఆడియెన్స్ లో ఆసక్తి పెరిగింది. సాధారణంగా విశ్వక్ సినిమాల్లో మాస్, యాక్షన్ ఎక్కువగా ఉంటుంది. కానీ ఈసారి ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్ తో వస్తున్నాడు. ఈ సినిమాలో విశ్వక్ సేన్ పాత్ర చాలా కొత్తగా ఉండబోతోంది. ఇందులో ఆయన ఒక సినిమా డైరెక్టర్ గా కనిపించబోతున్నాడు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్ చూస్తుంటే విశ్వక్ లుక్ చాలా స్టైలిష్ గా, కొత్తగా ఉంది. పసుపు రంగు షర్ట్ వేసుకుని, చేతిలో వాచ్ తో చాలా కూల్ గా కనిపిస్తున్నాడు. ఆ ఆటిట్యూడ్, ఆ బాడీ లాంగ్వేజ్ చూస్తుంటే క్యారెక్టర్ చాలా ఫన్నీగా డిజైన్ చేసినట్లు అర్థమవుతోంది. వాళ్లకంటే మనవాళ్లే బెటర్! ఇదేం షాక్ భాయ్? ఇక ఈ సినిమాతో టాలీవుడ్ కు కాయదు లోహర్ హీరోయిన్ గా పరిచయం అవుతోంది. స్క్రీన్ మీద విశ్వక్, కాయదు జోడీ చాలా ఫ్రెష్ గా కనిపిస్తోంది. వీరిద్దరి మధ్య ఉండే కెమిస్ట్రీ సినిమాకు హైలైట్ అయ్యేలా ఉంది. యూత్ కు కనెక్ట్ అయ్యే లవ్ స్టోరీకి తోడు, అనుదీప్ రాసే పంచ్ డైలాగులు ఈ జంట మధ్య సన్నివేశాలను మరింత ఎంటర్టైనింగ్ గా మారుస్తాయని టాక్. ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఆయన ఇచ్చే మాస్ బీట్స్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై నాగ వంశీ, సాయి సౌజన్య ఈ సినిమాను నిర్మిస్తున్నారు. వీరి బ్యానర్ లో వచ్చే సినిమాలకు క్వాలిటీ విషయంలో మంచి పేరుంది. ఈ సినిమా కూడా అదే రేంజ్ లో రిచ్ గా ఉండబోతోందని తెలుస్తోంది. ఏప్రిల్ నుంచి ఫిబ్రవరికి సినిమాను ప్రీపోన్ చేయడం అంటే అవుట్ పుట్ మీద మేకర్స్ కు ఎంత నమ్మకం ఉందో అర్థం చేసుకోవచ్చు. సంక్రాంతి హడావుడి తగ్గిన తర్వాత, ఫిబ్రవరిలో వచ్చే క్రేజీ సినిమా ఇదే కావచ్చు. వాలెంటైన్స్ డే మూడ్ లో లవర్స్ కు, ఫ్యామిలీ ఆడియెన్స్ కు ఈ 'ఫంకీ' రైడ్

# దేఖ్ లేంగే సాలా కు ఆ డైరెక్టర్ ఫిదా

దేఖ్ లేంగే సాలా అంటూ సాగే ఈ సాంగ్ మ్యూజిక్ లవర్స్ తో పాటూ సాధారణ ప్రేక్షకుల్ని కూడా ఎంతగానో ఆకట్టుకుంది.





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా ఉస్తాద్ భగత్‌సింగ్. శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఇదిలా ఉంటే రీసెంట్ గా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేశారు. దేఖ్‌లేంగే సాలాకు మంచి రెస్పాన్స్ దేఖ్ లేంగే సాలా అంటూ సాగే ఈ సాంగ్ మ్యూజిక్ లవర్స్ తో పాటూ సాధారణ ప్రేక్షకుల్ని కూడా ఎంతగానో ఆకట్టుకుంది. పైగా ఈ సాంగ్ లో పవర్ స్టార్ వేసిన స్టెప్పులు ఫ్యాన్స్ ను ఎంతో అలరించడంతో పాటూ ఆ స్టెప్పులు చూసి పవన్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అయ్యారు. ఇప్పటికే పవన్, దేవీ శ్రీ ప్రసాద్ కలయికలో పలు సినిమాలు రాగా, అవన్నీ చార్ట్ బస్టర్ ఆల్బమ్స్ అయ్యాయి. వాళ్లకంటే మనవాళ్లే బెటర్! ఇదేం షాక్ భాయ్? స్టెప్పులతో ఆకట్టుకున్న పవర్ స్టార్ వారిద్దరి కాంబినేషన్ లో వచ్చిన సాంగ్స్ అన్నీ మ్యూజికల్ హిట్సే. అంతేకాదు, గతంలో హరీష్ శంకర్, పవన్ కళ్యాణ్, దేవీ శ్రీ ప్రసాద్ కలయికలో వచ్చిన గబ్బర్ సింగ్ సాంగ్స్ బ్లాక్ బస్టర్ హిట్స్ అనే సంగతి కొత్తగా చెప్పనక్కర్లేదు. ఈ సాంగ్ లో పవన్ వేసిన స్టెప్పుల్లో గ్రేస్ బాగా కనిపిస్తోంది. మనకేమైనా సమస్యలొచ్చినప్పుడు స్ఫూర్తినిచ్చేలా ఈ సాంగ్ ఉంటుందని మ్యూజిక్ డైరెక్టర్ దేవీ శ్రీ ప్రసాద్ చెప్పగా, ఈ మూవీ నుంచి వచ్చే ప్రతీ కంటెంట్ అద్భుతంగా ఉంటుందని, సినిమా తప్పకుండా బ్లాక్ బస్టర్ అవుతుందని నిర్మాత నవీన్ యేర్నేని చెప్పారు. లైంగిక దాడి కేసులో నటికి ఊరట.. బాధితురాలికి అండగా నిందితుడి భార్య ఇదిలా ఉంటే దేఖ్ లేంగే సాలా సాంగ్ కు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో ఇప్పుడు ఈ సాంగ్ గురించి ఓ స్పెషల్ వీడియో రాబోతున్నట్టు తెలుస్తోంది. టాలీవుడ్ సీనియర్ డైరెక్టర్ వివి వినాయక్ కు ఈ పాట తెగ నచ్చేసిందని, ఈ సందర్భంగా ఓ స్పెషల్ వీడియో కూడా రాబోతుందని అంటున్నారు. ఇదిలా ఉంటే చాలా రోజుల తర్వాత తనకు డ్యాన్స్ వేయాలనిపిస్తుందని పవన్ కళ్యాణ్ గారు ఈ సినిమాలోని సాంగ్ విని తనతో అన్నారని గతంలో దేవీ శ్రీ ప్రసాద్ చెప్పింది బహుశా ఈ పాట గురించేనేమో అని ఇప్పుడంతా అనుకుంటున్నారు.

# చీరకట్టులో అనసూయ రాజసం.. గ్లామర్ కవ్వింతలు!

ఈ ఫొటోషూట్లో హైలెట్ ఆమె హెయిర్ స్టైల్ అనే చెప్పాలి. ఉంగరాల జుట్టును గాలికి వదిలేసి, ఆ కురుల మాటున ఆమె ఇస్తున్న ఎక్స్ప్రెషన్స్ కుర్రాళ్ళను కట్టిపడేస్తున్నాయి.



బుల్లితెర నుంచి వెండితెరకు వచ్చి సక్సెస్ అయిన వారిలో అనసూయ భరద్వాజ్ టాప్ లిస్ట్ లో ఉంటారు. యాంకర్గా తన ప్రయాణం మొదలుపెట్టినా, ఇప్పుడు స్టార్ నటిగా ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. ఒకవైపు సినిమాలు, మరోవైపు షోలతో బిజీగా ఉంటూనే.. సోషల్ మీడియాలో తన గ్లామర్తో ఎప్పుడూ ట్రెండింగ్లో ఉండటం ఈ బ్యూటీ స్పెషాలిటీ. తనదైన అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులలో చెరగని ముద్ర వేసుకున్నారు. లేటెస్ట్ గా అనసూయ తన ఇన్స్టాగ్రామ్లో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు నెట్టింట సెగలు రేపుతున్నాయి. మెటాలిక్ బ్లూ, గోల్డ్ కలర్ కాంబినేషన్ ఉన్న పట్టుచీరలో ఆమె రాజసం ఉట్టిపడేలా కనిపిస్తున్నారు. దీనికి మ్యాచింగ్గా స్లీవ్లెస్ డిజైనర్ బ్లౌజ్ ధరించి, ట్రెడిషనల్ చీరకట్టులోనూ గ్లామర్ డోస్ ఏమాత్రం తగ్గలేదని నిరూపించారు. ఆమె లుక్ చూస్తుంటే క్లాసీగా ఉంటూనే ఎంతో గ్లామర్ గా, స్టైలిష్గా అనిపిస్తోంది. డెకాయిట్ కోసం భలే ప్లాన్ ఈ ఫొటోషూట్లో హైలెట్ ఆమె హెయిర్ స్టైల్ అనే చెప్పాలి. ఉంగరాల జుట్టును గాలికి వదిలేసి, ఆ కురుల మాటున ఆమె ఇస్తున్న ఎక్స్ప్రెషన్స్ కుర్రాళ్ళను కట్టిపడేస్తున్నాయి. భారీ ఆభరణాల జోలికి వెళ్లకుండా, కేవలం పెద్ద డిజైనర్ చెవిపోగులు, చేతికి నల్లటి గాజులు ధరించి సింపుల్గా మెరిసిపోయారు. హిందీ పాట లిరిక్స్ను క్యాప్షన్గా పెడుతూ, తనలోని లవ్లీ యాంగిల్ను బయటపెట్టారు. కేవలం గ్లామర్ మాత్రమే కాదు, నటనలోనూ తనకు తానే సాటి అని అనసూయ ఎప్పుడో నిరూపించుకున్నారు. 'రంగస్థలం'లో రంగమ్మత్తగా, 'పుష్ప'లో దాక్షాయణిగా ఆమె చేసిన పాత్రలు అంత సులభంగా మర్చిపోలేం. విలక్షణమైన పాత్రలను ఎంచుకుంటూ, స్టార్ హీరోల సినిమాల్లో కీలక పాత్రలు పోషిస్తున్నారు. లేడీ ఓరియెంటెడ్ కథలను కూడా ఎంచుకుంటూ నటిగా తన పరిధిని రోజురోజుకూ పెంచుకుంటున్నారు. ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. సినిమా షూటింగ్లతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం అనసూయ ఎప్పుడూ యాక్టివ్గా ఉంటారు. అప్పుడప్పుడు వెస్ట్రన్ వేర్లో షాక్ ఇస్తూనే, ఇలాంటి చీరకట్టులో అచ్చమైన తెలుగుదనాన్ని చూపిస్తూ ఫ్యాన్స్ను సర్ప్రైజ్ చేస్తుంటారు. ఈ ఫోటోలను చూసిన నెటిజన్లు ఆమె అందాన్ని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. వయసు పెరుగుతున్నా ఆమెలోని గ్లామర్, ఎనర్జీ ఏమాత్రం తగ్గలేదని పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు.

# బాలయ్య 'అఖండ 2'.. నార్త్ వసూళ్ల సంగతేంటి?



టాలీవుడ్ నటసింహం బాలకృష్ణ.. రీసెంట్ గా అఖండ 2: తాండవం మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. బ్లాక్ బస్టర్ హిట్ మూవీ అఖండకు సీక్వెల్ గా రూపొందిన ఆ సినిమాకు బోయపాటి శ్రీను దర్శకత్వం వహించగా.. డిసెంబర్ 12వ తేదీన వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదలైంది. అయితే అప్పట్లో అఖండ మూవీ తెలుగులో మాత్రమే రిలీజ్ అవ్వగా.. ఇప్పుడు సీక్వెల్ అఖండ 2 తాండవం మాత్రం పాన్ ఇండియా రేంజ్ లో రూపొందింది. అందుకు కారణం.. ఓటీటీలోకి అఖండ అందుబాటులోకి వచ్చాక నార్త్ లో అదిరిపోయే రెస్పాన్స్ రావడమే. అందుకే సీక్వెల్ ను పాన్ ఇండియా రేంజ్ లో రూపొందించారు మేకర్స్. డెకాయిట్ కోసం భలే ప్లాన్ సినిమాలో సనాతన ధర్మం, దేశభక్తికి సంబంధించిన అంశాలను ఉత్తరాది ఆడియన్స్ కోసమే ఎక్కువగా పెంచినట్లు తెలుస్తోంది. శివుని తాండవం, హనుమంతుడి ప్రత్యక్షం, అనేక భక్తి పరమైన సన్నివేశాలు సినిమాకు హిందీలో ఆదరణ పెంచే లక్ష్యంతోనే చేర్చారని తెలుస్తోంది. అంతే కాదు.. ప్రమోషన్స్ కూడా ఫుల్ గా నిర్వహించారు. విడుదలకు కొద్ది రోజుల ముందు బాలయ్య ముంబై వెళ్లి మరీ సందడి చేశారు. కొన్ని హిందీ యూట్యూబ్ ఛానెళ్లకు ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఆ సమయంలో ఆయన కామెంట్స్.. మీమ్స్ గా మారినప్పటికీ.. డైరెక్టర్ తో కలిసి బాలయ్య కాస్త గట్టిగానే ప్రమోట్ చేశారు. అంతే కాదు.. నార్త్ లో పెద్ద ఎత్తున అఖండ 2 తాండవం మూవీని విడుదల చేశారు. వాలెంటైన్స్ డేకి మాస్ కా దాస్ గిఫ్ట్.. ఫంకీ రైడ్ రెడీ! అయితే ఇప్పుడు సినిమా హిందీ వెర్షన్ వసూళ్ల వివరాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. మొదటి మూడు రోజుల్లో హిందీ వెర్షన్ రూ.35 లక్షలు మాత్రమే వసూలు చేసినట్లు తెలుస్తోంది. దీంతో అది చాలా తక్కువ అనే చెప్పాలి. ఎక్కువ ఊహించామని, నార్త్ లో అఖండ సీక్వెల్ కు తక్కువే వచ్చాయని నెటిజన్లు అంటున్నారు. ఫస్ట్ వీకెండ్ అయిపోయాక కూడా అంత తక్కువ వసూళ్లు వచ్చాయా అని కొందరు షాక్ అవుతున్నారు. అదే సమయంలో ప్రీమియర్స్ తో కలిపి మూవీ రూ.59.5 కోట్లు వసూలు చేసినట్లు మేకర్స్ తెలిపారు. బాలకృష్ణ కెరీర్ లోనే మొదటిరోజు ఈ స్థాయిలో వసూలు చేసిన ఫస్ట్ మూవీ ఇదేనని చెప్పారు. ఇప్పుడు మూడు రోజులకు గాను వరల్డ్ వైడ్ గా రూ. 76 కోట్లు వసూల్ అయినట్లు వార్తలు వస్తున్నాయి.

# వారణాసి.. విక్రమార్కుడు తర్వాత ఇప్పుడేనా..

ఇక్కడ ప్రత్యేకంగా మాట్లాడుకోవాల్సిన విషయం ఒకటుంది. ప్రకాష్ రాజ్ లాంటి గొప్ప నటుడు తెలుగులో దాదాపు అందరు అగ్ర దర్శకులతో పనిచేశారు.

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్ లో వస్తున్న 'వారణాసి' సినిమా మీద రోజురోజుకూ అంచనాలు పెరిగిపోతున్నాయి. గ్లోబల్ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాలో కాస్టింగ్ విషయంలో జక్కన్న చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. లేటెస్ట్ గా ఈ సినిమా సెట్ లోకి విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ అడుగుపెట్టారనే వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో ఆసక్తి రేపుతోంది. ఇందులో ఆయన మహేష్ బాబుకు తండ్రి పాత్రలో కనిపించబోతున్నారట. ఈ పాత్ర సినిమాకు చాలా కీలకం అని తెలుస్తోంది. డెకాయిట్ కోసం భలే ప్లాన్ నిజానికి రాజమౌళి ఈ తండ్రి పాత్ర కోసం మొదట ప్రకాష్ రాజ్ ను అనుకోలేదట. వేరే ఒకరిద్దరు సీనియర్ నటులపై టెస్ట్ షూట్ కూడా నిర్వహించారని టాక్. కానీ వాళ్ళ పర్ఫార్మెన్స్ విషయంలో రాజమౌళికి ఎక్కడో చిన్న అసంతృప్తి ఉండిపోయిందట. తన కథకు, ఆ పాత్రలోని ఎమోషన్ కు ఆ నటులు సరిపోలేదని భావించి, చివరకు ఆ పాత్రను ప్రకాష్ రాజ్ దగ్గరకు తీసుకెళ్లారట. ఆయన సెట్ లోకి రావడంతో ఆ పాత్రకు నిండుతనం వచ్చిందని యూనిట్ వర్గాల మాట. ఇక్కడ ప్రత్యేకంగా మాట్లాడుకోవాల్సిన విషయం ఒకటుంది. ప్రకాష్ రాజ్ లాంటి గొప్ప నటుడు తెలుగులో దాదాపు అందరు అగ్ర దర్శకులతో పనిచేశారు. పూరీ జగన్నాథ్, వినాయక్, త్రివిక్రమ్, కృష్ణవంశీ.. ఇలా ఆ జనరేషన్ దర్శకులందరి సినిమాల్లో ఆయన పాత్రలు హైలైట్ గా నిలిచాయి. కానీ విచిత్రంగా రాజమౌళితో మాత్రం ఆయన ట్రావెల్ చాలా తక్కువ. ఇప్పటివరకు వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చింది ఒక్క 'విక్రమార్కుడు' సినిమా మాత్రమే. వాలెంటైన్స్ డేకి మాస్ కా దాస్ గిఫ్ట్.. ఫంకీ రైడ్ రెడీ! అప్పట్లో వచ్చిన విక్రమార్కుడు సినిమాలో కూడా ప్రకాష్ రాజ్ ది మెయిన్ విలన్ పాత్ర కాదు. ఆయన చేసింది చాలా తక్కువ నిడివి ఉన్న పాత్రే. ఆ తర్వాత రాజమౌళి తీసిన మగధీర, ఈగ, బాహుబలి, ఆర్ఆర్ఆర్ వంటి ఏ సినిమాలోనూ ప్రకాష్ రాజ్ కు అవకాశం రాలేదు. ఇన్నాళ్లకు మళ్లీ 'వారణాసి' సినిమాతో ఈ రేర్ కాంబినేషన్ సెట్ అయ్యింది. అందుకే ఈసారి రాజమౌళి ఆయనకు ఎలాంటి పాత్ర ఇచ్చారనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. టెస్ట్ షూట్స్ చేసి మరీ, వేరే వాళ్లు సరిపోరని ప్రకాష్ రాజ్ ను తీసుకున్నారంటే.. ఈసారి ఆయన పాత్ర నిడివి, ప్రాధాన్యత కచ్చితంగా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. విక్రమార్కుడు సినిమాలోలాగా ఏదో వచ్చిపోయే పాత్రలా కాకుండా, కథను మలుపు తిప్పే బలమైన ఎమోషనల్ పాత్ర అయ్యుంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. రాజమౌళి సినిమాల్లో తండ్రి పాత్రలకు ఎప్పుడూ ఒక పవర్ ఉంటుంది. మరోవైపు మహేష్ బాబు, ప్రకాష్ రాజ్ కాంబినేషన్ అంటేనే ఆన్ స్క్రీన్ మ్యాజిక్ అని అందరికీ తెలిసిందే. ఒక్కడు, దూకుడు, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు వంటి సినిమాల్లో వీరిద్దరి నటన అద్భుతంగా పండింది. ఇప్పుడు ఆ సెంటిమెంట్ కు రాజమౌళి టేకింగ్ తోడవుతోంది. దాదాపు దశాబ్దన్నర తర్వాత రాజమౌళి సినిమాలో ప్రకాష్ రాజ్ నటిస్తుండటంతో, ఈసారి ఆయన విశ్వరూపం గ్లోబల్ స్థాయిలో చూడొచ్చని ఫ్యాన్స్ ఫిక్స్ అవుతున్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710